నవతెలంగాణ 1
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
సోమవారం 8 మే 2023

బిల్లులు రాక కూలీ పనులు

- నడిమి తండాలో రూ.40 లక్షలతో అభివృద్ధి పనులు
- బిల్లులు మంజూరు చేయడంలో అధికారుల నిర్లక్ష్యం
- పనులు చేయించిన సర్పంచ్‌కు నేటికీ అందని బిల్లులు
- విధిలేక నేడు కూలీ పనులకు వెళ్తున్న సర్పంచ్ స్వాతి



మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అనేక గిరిజన తండాలను నూతన గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసింది. గ్రామ పంచాయతీలకు అభివృద్ధి నిధులు వస్తాయని గెలిచిన సర్పంచ్‌లకు నేడు నిరాశ, అప్పులపాలు, చివరికి కూలీ పనులు చేసుకుని బతకడం తప్పడం లేదు.

నవతెలంగాణ-చేగుంట

ఉమ్మడి చేగుంట మండలంలోని నడిమి తండా చెట్ల తిమ్మాయిపల్లి గ్రామ పంచాయతీని విడగొట్టారు. ఆరు తండాలను కలుపుకొని గ్రామపంచాయతీగా ఏర్పాటు చేశారు. నడిమి తండా గ్రామపంచాయతీలో 2019 ఎన్నికల్లో మహిళ హలవత్ స్వాతి శ్రీనివాస్ సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. సాజు తండా, గడ్డమీద తండా, వెనుక తండా, డేగవత్ తండా, లాల్య తండాల జనాభా 2,500. అన్ని తండాలలో ఓటర్ల సంఖ్య 850 మంది. నడిమి తండా గ్రామపంచాయతీ పరిధిలో కొత్తగా ఎన్నికైన సర్పంచ్ హలవత్ స్వాతి శ్రీనివాస్ అన్ని తండాలలో అభివృద్ధి పనులు చేశారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం సుమారు 800 మీటర్లు రూ,1.50 లక్షలు, పల్లె ప్రకృతి వనానికి రూ.1,50 లక్షలు, తెలంగాణ క్రీడా ప్రాంగణానికి రూ.1 లక్ష, సీసీరోడ్లకు రూ.30 లక్షలు, బోరు మోటారు, పైపులకు, బోరు బావికి రూ.2,50 లక్షలు, వర్షా తాకిడికి మర్రికుంట తెగిపోగా రూ.70 వేలతో మరమ్మతు చేయించారు. గ్రామపంచాయతీ ట్రాక్టర్ యాక్సిడెంట్ ఘటనలో ఒకరు మరణిస్తే రూ.2 లక్షలు ఖర్చు చేసి కోర్టు చుట్టూ తిరుగుతున్నా అధికారులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోవడం లేదు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి రూ.2 లక్షలు, అన్ని తండాలలో అభివృద్ధి కార్యక్రమాలకు సుమారు రూ.40 లక్షలు ఖర్చు చేసి పనులు చేపట్టారు. అప్పులు తెచ్చి, మిత్తిలు మీద పడడంతో చేసేదేమీ లేక దిక్కుతోచని పరిస్థితుల్లో తన వ్యవసాయ భూమి 20 గుంటలు అమ్మి కొంతవరకు అప్పు తీర్చారు. అప్పులు తీర్చే మార్గం కనిపించకపోవడంతో ఆమె నేడు కూలీ పనులకు వెళ్తున్నారు. సర్పంచ్‌లకు బిల్లులు మంజూరు చేయడానికి అధికారులు, ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

బిల్లులు ఇప్పించాలి

నాలుగు సంవత్సరాలలో ఎన్నో అభివృద్ధి పనులు చేశాం. బిల్లులు రాక పిల్లల చదువులకు ఫీజులు కట్టలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. కుటుంబం గడవక ఆరు కిలోమీటర్ల దూరంలోని మాసాయిపేట మామిడి తోటలో రోజు రూ.500లకు కూలీ పనులు చేసుకుంటున్నాం. ప్రభుత్వం వెంటనే స్పందించి బిల్లులు మంజూరు చేయాలని మనవి.

- హలావతి స్వాతి శ్రీనివాస్





అన్ని విద్యాసంస్థల్లో యోగ శిక్షణ

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు

నవ తెలంగాణ - సిద్దిపేట

ప్రజల మానసిక, శారీరక, ఆర్థిక వికాసానికి యోగ విద్య అద్భుతంగా పనిచేస్తుందని, అన్ని విద్యాసంస్థల్లో యోగ శిక్షణ ఇవ్వనున్నట్లు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగ జడ్జెస్ సర్టిఫికెట్ల పంపిణీ ఆదివారం మంత్రి క్యాంప్ ఆఫీసులో జరిగింది. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లక్ష్యంగా ముఖ్యమంత్రి అద్భుత పథకాలను అమలు చేస్తున్నారని చెప్పారు. భావి ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్రంలోని 26 వైద్య కళాశాలలో విద్యార్థులకు యోగశిక్షణ అందిస్తున్నామన్నారు. మున్ముందు తెలంగాణలోని అన్ని విద్యాసంస్థల్లో యోగ విద్యను ప్రవేశపెడుతున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచందర్ రాష్ట్ర టెక్నికల్ జాయింట్ కార్యదర్శి తోట సతీష్, జిల్లా గౌరవ అధ్యక్షులు కే. అంజయ్య, అధ్యక్షులు తోట అశోక్, ప్రధాన కార్యదర్శి నిమ్మ శ్రీనివాస్ రెడ్డి, యోగశిక్షకులు శిక్షకురాలు సంధ్య, భారత స్వాభిమాన్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు రంగాచారి, యోగ సభ్యులు సురేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మోడీ ప్రభుత్వానికి చరమగీతం పాడుదాం









- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్
- కార్మిక కర్షకుల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తుల పంచన చేరిన మోడీ ప్రభుత్వం
- 8 గంటల పనిదినం నాటి అమరుల త్యాగఫలమే
- మేడే స్ఫూర్తితో బలమైన పోరాటాలు చేయాలి
- ముగిసిన మేడే వారోత్సవాలు







నవతెలంగాణ-సంగారెడ్డి

సంఘం పెట్టే హక్కును కాలరాస్తున్న మోడీ ప్రభుత్వానికి చమరగీతం పాడుదామని, మోడీ పాలనలో బ్రిటిష్ కాలం నాటి చట్టాలు మళ్లీ ముందుకు వస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. ఆదివారం మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా సంగారెడ్డిలో మహనీయుల చిత్రపటాలను ఆటోలో పెట్టి భారీ ర్యాలీ నిర్వహించారు. సంగారెడ్డిలోని న్యూ బస్టాండ్ వద్ద సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భూపాల్ మాట్లాడుతూ కార్మిక కర్షకుల సంక్షేమం మరిచి కార్పొరేట్ శక్తుల పంచన చేరిన మోడీ ప్రభుత్వం చేరిందని అన్నారు. 8 గంటల పనిదినం నాటి అమరుల త్యాగఫలమే అన్నారు. నేడు దేశంలో ఉన్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక హక్కులను కాలరాస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులు ఆదాని, అంబానీలకు కట్టబెడుతుందని విమర్శించారు. మోడీ పాలనలో ప్రజలు సంతృప్తికరంగా లేరన్నారు. పెట్రోల్, డిజల్, వంట గ్యాస్ ధరలు పెంచడమే కాక నిత్యావసర ధరలను విపరీతంగా పెంచి పేద, మధ్యతరగతి వర్గాల నడ్డి విరుస్తున్నారని అని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తూ దేశ సమైక్యతను, సమగ్రతను దెబ్బతిస్తున్నారని ధ్వజమెత్తారు. పాఠ్యపుస్తకాలో భావితరాలకు అందించాల్సిన చరిత్రను మార్చుతూ మతోన్మాద భావాలను చొప్పించేలా బిజెపి పాలనలో సంఘ్ పరివార్ శక్తులు ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు. దేశంలోనే ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెట్టిన ఉన్నారని, దేశభక్తులైన వారు రక్షించుకోవాలన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ ప్రభుత్వం ఉన్న ఉద్యోగాలకు రక్షణ లేకుండా ఉద్యోగాల నుండి తొలగిస్తుందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తుందని, కార్మికుల పైన ఏ మాత్రం ప్రేమ లేదని చెప్పారు. కార్మికులకు కనీస వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. కనీస వేతనాల జీవోల సవరింపు, ఉద్యోగ భద్రత, అవుట్సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజ్, సమాన పనికి సమాన వేతనం చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులందరు తమ హక్కుల కోసం పోరాడాలని పిలుపునిచ్చారు. మేడే స్ఫూర్తితో పాలకుల విధానాలపై ఉద్యమిద్దామని ప్రజలకు, కార్మికులను కోరారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మల్లేశం, సాయిలు, రైతు సంఘం నాయకులు జయరాజు, నాయకులు యాదగిరి, బాగరెడ్డి, సురేష్, యాదవరెడ్డి, శోబా, వివిధ యూనియన్ల నాయకులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ సిద్దిపేట అర్బన్

ఐక్య ఉద్యమాలతోనే కార్మిక వర్గ హక్కులను రక్షించుకుంటామని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాముని గోపాలస్వామి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఆదివారం మేడే వారోత్సవాల ముగింపు సభ నిర్వహించారు. అంబేద్కర్ నగర్ 19 వార్డులో వారం రోజులపాటు ఆట పాట సంస్కృతిక నిర్వహించామని గోపాలస్వామి తెలిపారు. వారోత్సవాల ముగింపు సందర్భంగా వివిధ క్రీడల్లో పాల్గొన్న చిన్నారులకు జ్ఞాపకలను అందజేశారు. అనంతరం అంబేద్కర్ కాల నుండి పాత బస్టాండ్ మీదుగా ముస్తాబాద్ చౌరస్తా వరకు బైకు ర్యాలీతో అమరవీరుల స్థూపాన్ని ర్యాలీగా తీసుకువెళ్లి ముస్తాబాద్ చౌరస్తాలో ముగింపు సభను నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవికుమార్ లు మాట్లాడారు. యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఏం ప్లస్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాట మధు, జిల్లా అధ్యక్షుడు ర్యాకమ్ అశోక్, హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు మామిడాల కనకయ్య, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి తునికి మహేష్,తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు సుభిక్షంగా ఉండాలి: మంత్రి




నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆంజనేయ స్వామిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు అన్నారు. మంత్రి హరీష్ రావు ఆధ్వర్యంలో సిద్దిపేట క్యాంప్ కార్యక్రమంలో హనుమాన్ మాలదారణ స్వాములకు బిక్షా కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 2000 మంది స్వాములు బిక్షను స్వీకరించారు. ఉదయం అర్చకులు చిలకమర్రి వెంకట రమణా చార్యులు ఆధ్వర్యంలో అంజనేయ స్వామి వారికి పంచామృత అభిషేకం, అర్చన, హనుమాన్ స్వాముల భజన కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం హనుమాన్ స్మరణ రామ నామంతో అట్టహాసంగా హనుమాన్ స్వాములకి భిక్ష కార్యక్రమం జరిగింది. మంత్రి హరీశ్ రావు గారు స్వయంగా స్వాములకు బిక్షను వడ్డించారు.. అనంతరం హనుమాన్ స్వాములందరి ఆశీర్వాదాం తీసుకొని, వారికి తాంబూలాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అంజన్న మన అందరిని చల్లగా చూడాలని, ఈ ప్రాంతం ప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామిని ప్రార్థించారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

మృతురాల కుటుంబాలకు నగదు, బియ్యం పంపిణీ

నవతెలంగాణ-నంగునూరు



నంగునూరు గ్రామానికి చెందిన హమాలి కార్మికుని తల్లి దేవులపల్లి ఎల్లవ్వ పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. ఆదివారం నంగునూరు సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి మూడు వేల నగదు, 50 కిలోల బియ్యాన్ని వారి అనుచరుల ద్వారా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ గ్రామ ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కనకయ్య,వార్డ్ మెంబర్ దేవులపల్లి గణేష్, టిఎస్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి రాజేందర్, కులం అధ్యక్షుడు దేవులపల్లి పెద్ద భూమయ్య, సిద్దిపేట మల్లయ్య, చిన్న సిద్దయ్య, కట్ట రామచంద్రయ్య దేవులపల్లి బిక్షపతి,దేవులపల్లి హరిబాబు పాపిగారి కృష్ణ, పెరుమని మల్లయ్య, పెరుమని వెంకటయ్య, చిన్నోళ్ల కనకయ్య, బీఆర్ఎస్ నాయకుడు దేవులపల్లి క్రిష్ణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైక్లింగ్ కార్యక్రమాన్ని ప్రారంభించిన వంటేరు

నవ తెలంగాణ- గజ్వేల్



హైదరాబాద్లోని బొటానికల్ గార్డెన్లో హైదరాబాద్ బైసైకిలింగ్ క్లబ్ టి ఎస్ ఎఫ్ డి సి ఆధ్వర్యంలో బొటానికల్ గార్డెన్లో 2023 పాలపిట్ట సైక్లింగ్ ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని సైక్లింగ్‌ను తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాదులోని బొటానికల్ రోజురోజుకు కొత్త మెరుపులను దిద్దుకుంటుందన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు సాఫ్ట్ వేర్ ఉద్యోగులు, ఫార్మసి ఉద్యోగులు, పాదాచారులు, ప్రభుత్వ ప్రైవేటు రంగ సంస్థల ఉద్యోగులు చాలామంది ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు.టి ఎస్ ఎఫ్ డి సి ఆధ్వర్యంలో అర్బన్ పార్కులను రూరల్ పార్కులను బొటానికల్ లాంటి గార్డెన్లను ప్రజల అవసరాలు అనుగుణంగా సుందరంగా తీర్చిదిద్దుతున్న ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. పల్లెలలో పట్టణాలలో పచ్చని చెట్లతో పల్లె ప్రకృతి వనాలతో పల్లెలు ఆకుపచ్చగా మారాయన్నారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ కార్పొరేషన్ఎండి చంద్రశేఖర్ రెడ్డి, అధికారులు తదితరులున్నారు.

బీఆర్ఎస్వీ ప్రచార కార్యదర్శిగా క్రిష్ణ



నవతెలంగాణ-నంగునూరు

సిద్దిపేట నియోజకవర్గ బీఆర్ఎస్వీ ప్రచార కార్యదర్శిగా నంగునూరు చెందిన దేవులపల్లి క్రిష్ణను ఈ నెల 6న నియమించారు.ఈ సందర్భంగా క్రిష్ణ మంత్రి హరీష్ రావుకు,బీఆర్ఎస్వీ జిల్లా అధ్యక్షులు మెరుగు మహేష్ కు,మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డికి, నంగునూరు మండల మాజీ ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు చౌడుచెర్ల జయపాల్ రెడ్డికి, నంగునూరు మండల ప్రజా ప్రతినిధులకు, నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

గాంధీచౌక్ వ్యాపార సంఘం అధ్యక్షులుగా కాముని నగేశ్



నవ తెలంగాణ - సిద్దిపేట

గాంధీచౌక్ వ్యాపార సంఘం అధ్యక్షులుగా కాముని నగేశ్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా పాల సాయిరాం, ఉపాధ్యక్షులుగా తిరుణహరి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా చేకూరి రాజు, సహాయ కార్యదర్శి భాశెట్టి నాగరాజు, కోశాధికారి అంబడి పల్లి బాస్కర్, కార్యవర్గ సభ్యులుగా కొండబత్తిని కన్నయ్య, కొత్వాల్ అమర్ నాథ్, గూడూరి భగవాన్, సిరిగాది గణేష్, సయ్యర్ వాజీద్, గౌరవ సలహదారులుగా పెందోట శ్రీనివాసచారి, మరియాల సూర్యప్రకాశ్, సలహా సభ్యులుగా నిమ్మ క్రిష్టారెడ్డి, అబ్బత్తిని మహేశ్, యం.డి. నవాజ్, తౌటి బిక్షపతి, పొడిశెట్టి శ్రీనివాస్, యం.డి. కైసర్, నారాయణపేట యాదయ్య అన్నల్ దాస్ రమేశ్ ఎన్నికయ్యారు.

ఘనంగా కిరణ్ వర్ధంతి



నవ తెలంగాణ- గజ్వేల్

యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సీ ఐ టీ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ కిరణ్ నాలుగవ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్ సెక్షన్ ఆఫీసులో కిరణ్ ఫోటో కు నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి సధాకర్ మాట్లాడుతూ కిరణ్ విద్యుత్ సంస్థలు పనిచేస్తున్న ప్రతి కార్మికుని సమస్యల మీద అన్నిత్యం పోరాటం చేసి తన జీవితాన్ని విద్యుత్ సంస్థకు అంకితం చేశారన్నారు. మన మధ్య ల భౌతికంగా లేకున్నా కిరణ్ ఆశయ సాధన సాధన కోసం తన చూపిన పోరాట పటిమను కార్మికుల సమస్యల పరిష్కారమయ్యే వరకు కొనసాగించాలని కోరారు. కార్యక్రమంలో గజ్వేల్ డివిజన్ జనరల్ సెక్రెటరీ గుంటిపల్లి సధాకర్ గజ్వేల్ డివిజన్ కోశాధికారి యాదగిరి యాదవ్, గజ్వేల్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు, నాయకులు, బండ్ల శ్రీనివాస్, అమీర్, వెంకట్ స్వామి, జయేంద్ర నాయక్, సురేష్ మరియు మీటర్ రీడర్స్ కర్ణాకర్ , శ్రీనివాస్ రెడ్డి ,నర్సింలు, శివ, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

గజ్వేల్ బొడ్రాయిని సుంద్రీకరిస్తాం

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ పట్టణంలో బొడ్రాయి స్థలాన్ని సుంద్రీకరణ చేస్తామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి అన్నారు. ఆదివారం బొడ్రాయిని ఆయన పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ గజ్వేల్ పట్టణంలో నడి ఒడ్డున ఉన్న బొడ్రాయి పవిత్రమైందని అదే స్థలంలో సుంద్రీకరణ సర్కిల్ చేస్తామన్నారు. ఇందిరాపార్క్ నుండి కోట మైసమ్మ వరకు రహదారి విస్తరణ పనులు కొనసాగుతున్నాయని, త్వరలోనే రహదారి పనులు పూర్తవుతాయని బొడ్రాయి స్థలంలో చుట్టూ పరిశుభ్రంగా ఉండాలని సిబ్బందికి తగు సూచనలు చేశారు. కౌన్సిలర్ మామిడి విద్యారాణి శ్రీధర్,అయ్యప్ప దేవాలయం కమిటీ కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు పోచయ్య, రాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేసీఆర్ సర్కార్



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణలోని కేసీఆర్ ప్రభుత్వపాలన అస్తవ్యస్తంగా తయారైందని, ప్రభుత్వం నిరుద్యోగులతో జీవితాలతో చెలగాటమారుతుందని భారతీయ జనతా పార్టీ సిద్దిపేట జిల్లా అధికార ప్రతినిధి నందన్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం ప్రవేట్ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాలనపై విరుచుకుపడ్డారు అబద్ధాలతో ఉమ్మడి జిల్లా మెదక్ ప్రజానీకాన్ని మోసం చేసిన కేసీఆర్ ను గద్దె దించేదాకా నిద్రపోయేది లేదని స్పష్టంచేశారు. గజ్వెల్ రూపురేఖలు మారుస్తామన్న కేసీఆర్ మాటతప్పి జనాన్ని మోసగించారని గుర్తుచేశారు. వచ్చే ఎన్నికల్లో ప్రజాబలంతో బిజెపి జెండాను రెపరెపలాడిస్తామని ధీమా వ్యక్తంచేశారు. కార్యక్రమం రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ వెంకటరమణ, మెదక్ పార్లమెంట్ బిజెపి కన్వీనర్ రామ్మోహన్ గౌడ్, బిజెపి సీనియర్ నాయకులు యెల్లు రామిరెడ్డి, గురువా రెడ్డి, కప్పర ప్రసాద్ రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు పేర్ల శ్రీనివాస్, నాలాగామ శ్రీనివాస్, బిజెపి జిల్లా కార్యదర్శి కూడిక్యల రాములు, బిజెపి అసెంబ్లీ కన్వీనర్ వరంగతం సాయిబాబా, కో కన్వీనర్లు సురేష్, మహేష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్ యాదవ్, బిజెపి మండలాల అధ్యక్షులు పంజాల అశోక్, శశిధర్ రెడ్డి, పల్లె రమేష్ యాదవ్, బిజెపి నాయకులు నత్తి శివకుమార్, పెద్యాల శ్రీనివాస్, మన్నే శేఖర్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ మున్సిపాలిటీలో కుంటుపడుతున్న అభివృద్ధి

నవ తెలంగాణ- గజ్వేల్



గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పాలకవర్గ పంపకాల గొడవలతో మున్సిపాలిటీకి శాపంగా మారిందని బీజేవైఎం సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ అన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఒంటెత్తు పోకడలు, అసమర్థ వహిస్తున్న కౌన్సిలర్లు పెండింగ్లో ఉన్న సమస్యలు, పనులు ముందుకు సాగడం లేదు అన్నారు. మున్సిపాలిటీ కమిషనర్ సెలవులపై వెళ్లడంతో మున్సిపాలిటీలో ఏం జరుగుతుందో ప్రజలకు అర్థం కావడం లేదన్నారు. గజ్వేల్ పట్టణంలో కోట మైసమ్మ రోడ్డు మరుగున పడిపోయిందన్నారు. నత్త నడక నడుస్తున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, ముందుకు పడని కాటన్ మార్కెట్ నిర్మాణం, గల్లీ రోడ్లు అధ్వానంగా మారిపోయాయి మున్సిపాలిటీలో పరిశుభ్రత లోపించింది వీటన్నిటికీ కారణం గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచి కెసిఆర్ మరలా గజ్వేల్ ను పట్టించుకోకపోవడం లేదన్నారు. 2018 ఎన్నికలు జరిగి నాలుగున్నర ఏండ్లు అవుతున్న గజ్వేల్ ముఖం చూడలేదు అన్నారు. గజ్వేల్ ప్రజలు ఎమ్మెల్యేగా చేస్తేనే కెసిఆర్ ముఖ్యమంత్రి పదవి చేపట్టారని అది తెలుసుకోవాలన్నారు. మంత్రి హరీష్ రావు గజ్వేల్ ప్రజలకు మాయమాటలు చెబుతున్నారని అది నమ్మే పరిస్థితిలో గజ్వేల్ ప్రజలు లేరన్నారు. గజ్వేల్ అభివృద్ధిపై వెంటనే సమీక్ష నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. సిద్దిపేట జిల్లా కార్యదర్శి కూడిక్యాల రాములు, బిజెపి అసెంబ్లీ కొ కన్వీనర్ ఎలుకంటి సురేష్, బిజెపి నాయకులు మన్నె శేఖర్, గుర్రం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

విజయ డెయిరీని సందర్శించిన అదర్ సిన్హా

నవ తెలంగాణ - సిద్దిపేట



పట్టణంలోని విజయ డెయిరీని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య అభివృద్ధి, డెయిరీ డెవలప్మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అదర్ సిన్హా జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్‌తో కలిసి ఆదివారం పరిశీలించారు. విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ గోపాల్ సింగ్‌ను పాల సేకరణ, శీతలీకరణ, ఇతర వివరాలను తెలియజేశారు. ఏడు శాతం వెన్న కలిగిన పాల ధరను ఈ సంవత్సరం 1 ఏప్రిల్ నుండి 55 రూపాయల నుండి 60 రూపాయలకు పెంచినట్లు తెలిపారు. రోజుకు 32 వేల లీటర్ల నుండి 42 వేల లీటర్లకు పాల సేకరణ అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 1 నుండి పెరిగిన పాల సేకరణ ధరల వివరాల చార్టుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధర్ సిన్హా మాట్లాడుతూ పాల సేకరణ ధర పెరిగినందున రైతులకు అదనంగా ఆదాయం సమకూరుతున్నందున పాడి రైతులకు పెరిగిన పాల ధరల పై అవగాహన కలిగించి, రోజువారి సేకరణ 60 వేల లీటర్లకు పెరిగేలా కృషి చేయాలని తద్వారా ప్రజలకు శుద్ధమైన పాలను మరింత అందించవచ్చు అని అన్నారు. కార్యక్రమంలో విజయ డైరీ సిద్దిపేట మేనేజర్ శ్రీజ, జూనియర్ మేనేజర్ మురళి, అసిస్టెంట్ మేనేజర్ రామస్వామి, సిబ్బంది తదితరులు ఉన్నారు. అనంతరం కోమటి చెరువును సందర్శించి కోమటి చెరువు అద్భుతంగా ఉందన్నారు.


సామాజిక తెలంగాణ కోసం మరో ఉద్యమం

నవ తెలంగాణ మిరు దొడ్డి



సామాజిక తెలంగాణ సాధన కోసం మరో ఉద్యమం చేపట్టాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 10న ఉమ్మడి మెదక్ జిల్లా సదస్సు సిద్దిపేటలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహిస్తున్నామని అన్నారు. తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. సామాజిక తెలంగాణా సాధన కోసం. పొలిటికల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేశారన్నారు. వచ్చే ఎన్నికలలో పోటి చేసి దళిత బహుజనుల సత్తా చాటు తామన్నారు. సిద్దిపేట జిల్లా సదస్సుకు దళిత బహుజనులు పెద్ద ఎత్తున తరలి రావాలని మాజీ జెడ్పిటిసి నర్మాల చంద్రం డిబిఎఫ్ నాయకులు ముత్యాల భూపాల్, సిపిఎం నాయకులు మద్దెల అంజయ్య స్వామి పాల్గొన్నారు

అంబేద్కర్ విగ్రహాన్ని అపహరించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవ తెలంగాణ మిరు దొడ్డి

అంబేద్కర్ విగ్రహాన్ని అపహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో గత ఆరు నెలల క్రితం ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు తీసుకెళ్లడం సరైందికాదన్నారు. విగ్రహాన్ని దొంగిలించిన వారిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. దళితులపై నమోదు చేసిన కేసులను ఎత్తివేయాలని కోరారు. పోలీసులు తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీనివాస్, దళిత సంఘాల నాయకులు ప్రవీణ్, కిరణ్, ఆస్క స్వామి, బిక్షపతి పరశురాములు, ప్రసాద్ పలువురు పాల్గొన్నారు.

వృథాగా మరుగుదొడ్లు

- ప్రయాణికులకు తప్పని బాధలు
- పట్టించుకోని ప్రభుత్వ అధికారులు రాజకీయ నాయకులు

నవతెలంగాణ జగదేవపూర్

సొంత కేసీఆర్ నియోజకవర్గంలోనే అపరిశుభ్రంగా మరుగుదొడ్లు అయిన పట్టించుకోని అధికారులు. లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లు ప్రయాణికులకు పనికిరాకుండా పోతున్నాయని వాపోతున్నారు కేసీఆర్ సొంత నియోజకవర్గంలోని ఇలా ఉంటే రాష్ట్రం పరిస్థితి ఏంటని ప్రయాణికులు ఆశ్చర్యపోతున్నారు. మండల కేంద్రంలో గల ప్రయాణ ప్రాంగణంలో బస్సుల కోసం ఎదురుచూసే సామాన్య ప్రజలకు బాధలు తప్పడం లేదు. పలుమార్లు వార్తాపత్రికలో ప్రచురితమైన సంబంధిత అధికారులు స్థానిక నాయకులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. గ్రామసభలు, జనరల్ బాడీ సమావేశాలు కొనసాగిన ప్రయాణికులకు బాధలు మాత్రం తప్పడం లేదు.

ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు విద్యార్థులు ఈ ప్రయాణ ప్రాంగణం లోకి ద్వారా బస్సులలో



బయలుదేరి తమ యొక్క పనులు మరియు చదువులు ముగించుకొని తిరిగి రావాల్సి ఉంటుంది .కానీ ప్రయాణ ప్రాంగణంలో బస్సుల కోసం ఎదురుచూసే వారికి కనీసం మరుగుదొడ్లు ఉన్న ప్రారంభానికి నోచుకోలేదు. ప్రయాణికులకు కనీసం మంచినీటి సౌకర్యం కల్పించలేని పరిస్థితిలో ఉంది .కనీసం మండల కేంద్రంలో గల ప్రయాణ ప్రాంగణం కు సంబంధించిన అధికారులు గాని రాజకీయ నాయకులు గాని పట్టించుకోకుండా ఉన్నారంటే ఆశ్చర్య



పోవాల్సిన అవసరం లేదు . సుమారు 10 లక్షలు వెచ్చించి నిర్మించిన మరుగుదొడ్లను కూడా వినియోగంలోకి తేలేకపోతున్నారంటే ఇంతటి అసమర్థత ఏముంటుందని ప్రయాణికులు వాపోతున్నారు. నిర్మించి కనబడుతున్న వినియోగంలోకి తీసుకుపోరాడని గల కారణాలు ఏంటి అని ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఏదిఏమైనా ప్రయాణ ప్రాంగణంలో ప్రాణానికులకు మంచినీటి సౌకర్యం గాని మరుగుదొడ్ల బాధలు తప్పేది ఎప్పుడో వేచి చూడాలి.

ఎల్లమ్మ జాతరకు హాజరుకావాలని రాజనర్సింహకు ఆహ్వాన పత్రిక



నవతెలంగాణ-పుల్కల్

పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని వెండికోల్ గ్రామంలో జరగనున్న రేణుక ఎల్లమ్మ జాతరకు హాజరు కావాలని సర్పంచ్ పల్లవి జయరాంరెడ్డి శనివారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం దామోదర్ రాజనర్సింహకు జాతర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ సీఎం రాజనర్సింహ మాట్లాడుతూ.. పుల్కల్ ఉమ్మడి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత తమదేనన్నారు. నేటి పాల కులు ఎలాంటి అభివృద్ధి పనులు చేశారో చూపించాలని డిమాం డ్ చేశారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో అధికార పార్టీకి ఓటర్లు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

2



సంగారెడ్డి

సోమవారం 08 మే 2023

కొల్లూరు పోలీస్‌స్టేషన్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో నూతనంగా ఏర్పాటవుతున్న పోలీస్ స్టేషన్‌ను తాత్కాలికంగా ఉస్మాన్‌నగర్‌లో ఏర్పాటు చేయనున్నట్టు పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం ఉదయం స్థానిక ప్రజాప్రతినిధులు, పోలీసు అధికారులతో కలిసి ఉస్మాన్ నగర్ లో స్థలాన్ని పరిశీలిం చారు. నూతన భవనం మంజూరు చేసే వరకు ఉస్మాన్ నగర్ లో తాత్కాలిక భవనం కేంద్రంగా పోలీస్ స్టేషన్ ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మెన్ రాములు గౌడ్, తహసిల్దార్ జయ రాములు, సిఐ సంజయ్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ భవన్‌లో ఘనంగా ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-నారాయణఖేడ్

అంబేద్కర్ పూలే సేవా సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కమిటీ, జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో కేక్ కట్ చేయించారు. అంబేద్కర్ పూలే సేవా సమితి రాష్ట్ర అధ్యక్షులు రహీమ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై.పండరి, ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు భీమసేనలు ఎమ్మెల్యేను ఘనంగా శాలువాతో సన్మానించి.. అంబేద్కర్ చిత్రపటం బహూకరించారు. అనంతరం ఎమ్మెల్యే కు అంబేద్కర్ భవన్ ప్రహరీ గోడ, మరుగు దొడ్లు, ఐమాక్స్ లైట్ ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందజేశారు. అందుకు ఎమ్మెల్యే తప్పకుండా చేయిస్తా అని హామీ ఇచ్చినట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో అంబేడ్కర్ పూలే సేవా సమితి సంగారెడ్డి జిల్లా ఇంచార్జి అఖిల్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షుడు కుమార్, నారాయణ్ ఖేడ్ డివిజన్ అధ్యక్షుడు ఎస్ నర్సింలు, నాయకులు ఇస్మాయిల్, మహిళ నాయకులు ఆర్తి మాల శంరావు,నారాయణ్ తదితరులు పాల్గొన్నారు.

నీట్ 2023 పరీక్ష ప్రశాంతం..



నవతెలంగాణ-సంగారెడ్డి

నీట్-2023 పరీక్ష సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రశాంతంగా జరిగిందని కోఆర్డినేటర్ ఈ.జ్యోతి రెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో 8 పరీక్షా సెంటర్లలో.. 2811 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సుండగా 2778 మంది విద్యార్థులు పరీక్షలు రాశారని తెలిపారు. 33 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాలేదన్నారు.

జాతీయస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్‌కు గురుకుల విద్యార్థిని ఎంపిక



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని బుదేరా మహిళా సాంఘిక సంక్షేమ గురుకుల డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న బోనాల ఇందు.. ఈనెల 5న హైదరాబాదులోని నారాయణపేట వేదికగా జరిగిన రాష్ట్రస్థాయి షూటింగ్ బాల్ టోర్నమెంట్లో స్వర్ణ పతాకం సాధించిందని ఫిజికల్ డైరెక్టర్ రమదేవి తెలిపారు. అంతే కాకుండా మే 25 నుండి 28 వరకు ఉత్తరప్ర దేశ్‌లోని హరిద్వార్ వేదికగా జరగబోయే జాతీయస్థాయి షూటింగ్ బాల్ టోర్నమె ంట్‌కు కూడా ఎంపికయిందన్నారు. కాగా కళాశాల ప్రిన్సిపల్ అరిపా తెహసీన్ ఆరా మరియు కళాశాల బృందం జాతీయస్థాయిలో ఎంపికైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. జాతీయస్థాయిలో సత్తా చాటి రాష్ట్రానికి, మండలానికి, కళాశాలకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిస్తూ.. ఇందు కు అభినందనలు తెలిపారు.

బైక్ అదుపుతప్పి కిందపడడంతో యువకుడి మృతి



నవతెలంగాణ-పుల్కల్

బైక్ అదుపు తప్పి కిందపడడంతో యువకుడు మృతి చెందాడు. పుల్కల్ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాదులోని గచ్చిబౌలి ప్రాంతానికి చెందిన వీరిన్ మానస్(22) హైదరాబాదు నుంచి సింగూరు రిజర్వాయర్‌ను చూసేందుకు తన బైక్ పై బయలుదేరాడు. ఈ క్రమంలో పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని శివంపేట గ్రామ శివారులో ఉన్న మూల మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. హెల్మెట్ ఎగిరిపోవడంతో తలకు బలంగా దెబ్బ తగలి.. అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు.

నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-పటాన్‌చెరు

ఈనెల 11న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జరిగే నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని పటాన్‌చెరు మాజీ జెడ్పీటీసీ, ఓబిసి మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడీల శ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. మండలంలోని ఇస్నాపూర్‌లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 11న సంగారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న నిరుద్యోగ మార్చ్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, జాతీయ, రాష్ట్ర నాయకులు హాజరవుతున్నట్టు చెప్పారు. నియోజకవర్గాల నుంచి మండల కేంద్రాల నుంచి బూత్ స్థాయి వరకు బీజేపీ నాయకులు కార్యకర్తలు, పార్టీలకు అతీతంగా నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

స్నేహభావంతో వ్యాపారం నిర్వహించాలి



నవతెలంగాణ-నారాయణఖేడ్

పట్టణంలో రాజా రాజేశ్వరి టిఫిన్ సెంటర్‌ను ఆదివారం సీపీఐ(ఎం) ఏరియా కన్వీనర్ చిరంజీవి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని సరసమైన ధరలకు టిఫిన్ అందించాలన్నారు. స్నేహభావంతో వ్యాపారం నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో హోటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈత కొట్టేందుకు వెళ్లి.. యువకుడు మృతి



నవతెలంగాణ-కోహీర్

ఈత కొట్టేందుకు వెళ్లిన ఓ యువకుడు మృతిచెందిన ఘటన బడంపేట దేవాలయ ఆవరణలో ఆదివారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకా రం.. మండలంలోని బిలాల్‌పూర్ గ్రామానికి చెందిన మ్యాతరి చింటు (20) అనే యువకుడు బడంపేట రాచన్న స్వామి దేవాలయంలో ఆదివారం జరిగిన వివా హానికి వెళ్లాడు. అయితే ఆలయ ఆవరణలో ఉన్న గుండంలో ఈతకొట్టేందుకు వెళ్లి నీటమునిగి మృతి చెందాడు. కాగా మృతదేహం కోసం గుండంలో గాలింపు చర్యలు చేపట్టారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

దానంపల్లిలో సీఎస్‌సీ డిజిటల్ విలేజ్ ప్రారంభం



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండలం దానంపల్లిలో సీఎస్‌సీ డిజిటల్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆదివారం ఆందోల్ ఎంపీపీ జోగు బాలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులు ఈ డిజిటల్ విలేజ్ ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మరింత పెద్ద ఎత్తున కార్యక్రమాలు జర పడానికి ప్రజలు సహకారం చేయాలని కోరారు. డిజిటల్ విలేజ్‌గా జిల్లాలో దానంపల్లి గ్రామం ఎంపిక చేశారు. దీని ద్వారా గ్రామంలో అనేక రకాల కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరియు ఆన్లైన్ సేవలు, డిజిటల్ విద్య అనేక రకాల సర్వీసులు అందించబడుతుందని సిఎస్సి జిల్లా మేనేజర్ కిషన్ రాథోడ్ తెలిపారు. ఈ కార్యకమంలో సర్పంచ్ పోచ య్య, ఉప సర్పంచ్ రాములు,వార్డ్ మెంబర్ నరేందర్, విఎల్ఈ శశిధర్ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

వేసవి దుక్కులకు వేళాయె..!



- మండలంలో సాగు విస్తీర్ణం దాదాపు 40 వేల ఎకరాలు
- పంటల్లో తెగుళ్లు, కలుపు మొక్కల నివారణకు దుక్కులు దున్నడం ఉపయోగకరం..
- రైతులకు వేసవి దుక్కులపై అవగాహన కరువు

నవతెలంగాణ-ఝరాసంగం

'దాదాపు యాసంగి పంటలు ముగియనున్నాయి. ఇంకో నెల రోజుల్లో వేసవి కాలం ముగుస్తుంది. రైతులు సాగుచేసిన పంట ఉత్పత్తులు చేతికి వచ్చాయి. సాగు భూములు కూడా ఖాళీగా ఉన్నాయి. ఈ సమయంలోనే భూసారం పెరిగేలా సరైనా జాగ్రత్తలు తీసుకుంటే వానకాలం పంటలకు ఎలాంటి ఇబ్బందులు ఉండవని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తు న్నారు. వేసవి దుక్కులకు, భూసార పరీక్షలు చేయించుకోవడానికి ఇదే సరైనా సమయమంటున్నారు. ఈ విధంగా చేయడం వల్ల వానకాలం పంటలో తెగుళ్లు, కలుపు మొక్కల నివారణకు ఉపయోగకరంగా ఉంటుందని చెబుతున్నారు.'

దుక్కులు చేయకపోవడంతో కలిగే నష్టాలు..

ఎక్కువమంది రైతులు ఆలోచించేది ఏమిటంటే.. వానకాలం, యాసంగి పంట పండిన తరువాత తిరిగి వర్షాకాలం వచ్చే వరకు భూమిని దున్నకుండా వదిలేస్తారు. అలా చేయడం వల్ల కలుపు మొక్కలు పెరిగి భూమినిలోని నీటిని, పోషక పదార్థాలను గ్రహించి భూమికి సత్తువ లేకుండా చేస్తాయి. ఫలితంగా భూసారం తగ్గిపోవడమే కాకుండా భూమి లోపలి పొరల నుంచి నీరు గ్రహించుకుని ఆవిరై పోయే ప్రమాదం ఉంది. అంతేకాకుండా భూమిలో ఉండేటటువంటి క్రిమికీటకాలు చనిపోకుండా వాటి స్థావరాలను విస్తరించే అవకాశం ఎక్కువగా ఉంటుంది. వీటి ద్వారా పంట దిగుబడి తగ్గే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

వేసవి దుక్కితో లాభాలెన్నో..

వేసవికాలంలో దుక్కులు దున్నితే రైతులు పంటకోత అనంతరం పొలాన్ని అలా వదిలివేస్తుంటారు. దీంతో తొలకరి వానలు పడగానే నీరు భూమిలోకి ఇంకిపోకుండా బయటకు వెళ్తుంది. వర్షాలకు ముందే భూమిని దున్నడం వల్ల తొలకరి వర్షాలు పడగానే నీరు భూమిలోకి ఇంకి భూమి కోతకు గురికాకుండా ఉంటుంది. లోతు దుక్కులతో భూమి పైపొరలు కిందికి, కింది పొరలు పైకి తిరగబడి నేల సారవంతంగా మారుతుంది. ఇలా భూమిలో తేమ శాతం పెరిగి, భూసారం అభివృద్ధి,పురుగులు,తెగుళ్ల యాజమాన్యం,కలుపు మొక్కల నివారణ వంటి ప్రయోజనాలు సమకూరుతాయి. వేసవి దుక్కులు దున్నే ముందు పశువులు పెంట,పోగు,కంపోస్టు ఎరువు,మట్టిని వెదజల్లడం ద్వారా సారవంతమైన పంట దిగుబడితో పాటు తేమశాతం పెరుగుతుంది. దీని ద్వారా వానాకాలంలో విచ్చేటటువంటి విత్తనాలకు ఎలాంటి క్రిమిసంహారక కీటకాలు చేరకుండా ఉండడం తోపాటు, మొలకెత్తి విత్తనాలకు సరిపడా తేమలవించి మొక్కలు ఎదుగుదలకు తోడ్పాటు ఇస్తుంది.

భూసారం పెరిగే అవకాశం ఎక్కువ...

వేసవి దుక్కులు లోతుగా, వాలుగా, అడ్డంగా దున్నుకోవాలి. వాలుకు అడ్డంగా దున్నుకోవడం వల్ల వాన నీరు భూమిలోకి ఇంకేందుకు అనుకూల పరిస్థితి ఏర్పడుతుంది. భూమి కూడా ఎక్కువ తేమను గ్రహించి నిల్వ చేసుకునే సామర్థ్యం పెరిగెందుకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. వేసవి దుక్కులు దున్నేముందు పొలంలో గొర్రెలు, పశువుల మందలు తోలడం వల్ల అవి విసర్జించిన వ్యర్థాలు భూమిలోకి చేరి సేంద్రియ పదార్థం తయారవు తుంది. దిని ఫలితంగా భూసార వృద్ధిలో ఎంతగానో ఉపయోగపడుతుంది. సాధారణంగా రైతులు పంట చేతికం దగానే పంటల నుంచి వచ్చే ఎండు ఆకులు,చెత్త కాల్చివేయ ‌కుండా అవకాశమున్న వారు లోతు దుక్కులు చేయటం మూలంగా పంట చెత్త, చెదారం, ఎండు ఆకులు,నేల పొరల్లో కలిసిపోయి ఎరువుగా మారి భూసారం పెరుగుత‌ంది. దీంతో పంటకు కావలసిన పోషక పదార్థాలు పుష్కలంగా లభించిది పంట దిగుబడి ఎక్కువగా వచ్చే అవకాశాలు ఉంటాయి.

క్రిమి కీటకాలు నాశనం..

వేసవిలో చాలావరకు భూమి ఖాళీగా ఉంటుంది. కాబట్టి అలాంటి సమయంలో పంటలను ఆశించే అనేక రకాల పురుగులు పంటకోత దశల్లో వాటి నిద్రావస్థ దశలను నేల, చెత్త, చెదారం, కొయ్య కాండలో గడుపుతాయి. తెగుళ్లను కలుగజేసే శిలీంద్రాలు తదితరమైనవి భూమి లోపల ఆశ్రయం పొందు తాయి. వీటి శిలీంద్ర బీజాలు భూమిలో నిల్వ ఉంటాయి. వేసవి లోతు దుక్కుల వలన నిద్రావస్థ దశలో భూమిలోని చీడపురుగుల కో శాలు, గుడ్లు, లార్వాలు, గుడ్లను, పక్షులు, కొంగలు, కాకులు తిని వాటిని నాశనం చేస్తాయి. అదే విధంగా వేసవి దుక్కల వల్ల భూమిలోపల పొరల్లో ఉన్న శిలీంద్ర బీజాలు మట్టితో పాటు నేలపైకి వస్తాయి. బయట అధిక ఉష్ణోగ్రతలకు అవి చనిపోతాయి.

కలుపు నివారణకు దోహదపడుతుంది..

సీజన్‌కు ముందుగా వేసవి దుక్కులను తయారుచేసుకోక పోవడంతో కలుపు పెరిగి రైతుకు అదనపు భారంగా మారుతుంది. పంట లేని సమయంలో కలుపు మొక్కలు పెరిగి అవి భూమిలోని నీరు, పోషకాలను ప్రత్యక్షంగా గ్రహించి పంట దిగుబడిని తగ్గిస్తాయి. అంతే కాకుండా అనేక రకాల పురుగులు, శిలీంద్రాలకు ఆశ్రయాన్ని కల్పించడం ద్వారా పరోక్షంగా పంట నష్టానికి కారణమవుతాయి. కాబట్టి వేసవిలోతు దుక్కులతో పాతుకుపోయిన కలుపు మొక్కలు వాటి విత్తనాలు నేలపై పొరల్లోకి చేరి నశిస్తాయి.

భూసార పరీక్షలు చేయించుకోవాలి



వేసవి దుక్కులు ఏప్రిల్ మాసం నుంచి మే చివరి వారం వరకు అనువైన సమయం ఉంటుంది. ప్రభుత్వం నుండి రైతులకు వేసవి దుక్కుల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశాలు ఇవ్వలేదు. రైతులు ఎవరైనా స్వచ్ఛందంగా భూసార పరీక్షలు నిర్వహించాలని ముందుకొస్తే మట్టి నమూనాలను జిల్లా కేంద్రానికి పంపించి వారం రోజులలో ఫలితాలను అందిస్తాం. భూసారం తక్కువగా ఉన్న భూమిలో జీవ,సేంద్రియ ఎరువులను వాడినట్లయితే పంట దిగుబడి పెరిగే అవకాశాలు కూడా ఉంటాయి. గతంలో ప్రభుత్వం వానకాలం పంటలకు ముందు 'మన తెలంగాణ-మన వ్యవసాయం' కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించేవారు.గత మూడు సంవత్సరాల నుండి ఈ కార్యక్రమం చేపట్టడం లేదు. భూసార పరీక్షలపై క్లస్టర్ వారిగా రైతులకు ఆహ్వానం కల్పిస్తున్నాం.

-వెంకటేష్, ఝరాసంగం మండల వ్యవసాయ అధికారి

మల్లన్న జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే జిఎంఆర్



నవతెలంగాణ-రామచంద్రాపురం

తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు తండాలో ఆదివారం నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మల్లికార్జున స్వామి జాతర మహోత్సవాల్లో పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎమ్మెల్యే జిఎంఆర్‌కు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు నరసింహ, తండావాసులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ శుభాకర్యాల్లోపాల్గొన్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలో ఆదివారం జరిగిన పలు వివాహాది శుభాకర్యాలయాలల్లో ఎమ్మెల్యే మాణిక్‌రావు.. ఉమ్మడి మెదక్ జిల్లా డీసీఎంఎస్ చైర్మెన్ మల్కాపురం శివ కుమార్, రాష్ట్ర మైనారిటీ కమిషన్ మెంబర్ మొహమ్మద్ తన్వీర్‌తో కలిసి పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సిడిసి చైర్మన్ ఉమాకాంత్ పాటిల్, ఆత్మ కమిటీ చైర్మన్ పెంటా రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ గుండప్పా, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ మహంకల్ సుభాష్, బిఆర్ఎస్ పార్టీ జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు సయ్యద్ మొహిఉద్దిన్, బిఆర్ఎస్ పార్టీ న్యాల్కాల్ మండల అధ్యక్షులు రవీందర్, మొగుడంపాల్లి మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, కోహిర్ మండల అధ్యక్షులు నర్సింలు యాదవ్, న్యాల్కాల్ మండల, సర్పంచ్ ఫోరమ్ అధ్యక్షులు రవి కుమార్ మాజీ సర్పంచ్ వెంకటేశం, మాజీ కేతకీ ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

దత్తాత్రేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కరపత్రం విడుదల



నవతెలంగాణ-ఝరాసంగం

జహీరాబాద్ మున్సిపాల్టీ పరిధిలోని రంజోల్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు విజయవంతం చేయాలని బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమ పీఠాధిపతులు 108 వైరాగ్య శిఖామని అవధూత గిరి మహారాజ్, డాక్టర్ సిద్దేశ్వర స్వామి, రంజోల్ రాజయోగ ఆశ్రమ పీఠాధిపతి రాచయ్య స్వామి తెలిపారు. ఆదివారం బర్దిపూర్ శ్రీ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో రంజోల్ గ్రామస్తులతో కలిసి కరపత్రాన్ని విడుదల చేశారు. మే 13,14,15 తేదీలలో ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. 13వ తేదీన ప్రారంభమై 15 వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ దత్త యజ్ఞం, 10 గంటలకు కళాసంకష్ట హెూమం, 11:30 నిమిషాలకు స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠాపన, శిఖర స్థాపన, నవగ్రహ స్థాపన ప్రవచన కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. శ్రీ దత్తాత్రేయ స్వామి మూలస్థానమైన కర్ణాటక, గానగాపూర్ దేవస్థానం ప్రధాన అర్చకులు విజయ్ భీమ్ భట్టు, చింతామణి భట్టా ఆధ్వర్యంలో ఉత్సవాలు, పూజ కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఐక్య పోరాటాలు నిర్వహించాలి

- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్
- బీరంగూడలో ఘనంగా మేడే ముగింపు వారోత్సవాలు



నవతెలంగాణ-అమీన్‌పూర్

కార్మిక వర్గ హక్కుల కోసం, సమస్యల పరిష్కారం కోసం రాబోయే కాలంలో ఐక్య పోరాట నిర్వహించేందుకు కార్మికులందరూ ఏకం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. అమీన్‌పూర్ మున్సిపాల్టీ పరిధిలోని బీరంగూడ టెంపుల్ కమాన్ ప్రాంగణంలో మేడే వారోత్సవాల ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వారోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా భారీ బహిరంగ సభ, ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అమరవీరుల చిత్రపటానికి కార్మిక నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. అనంతరం బీరంగూడ పుర వీధుల గుండా పెద్ద ఎత్తున కార్మికులు మేడే వారోత్సవ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ.. మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా సభలు, ర్యాలీలు నిర్వహించేందుకు సిఐటియు పెద్ద ఎత్తున యొక్క కార్యక్రమం చేపట్టడంతో పాటు మేడే ప్రాధాన్యత ప్రత్యామ్నాయ సంస్కృతి, ఆర్థిక సామాజిక సంస్థల రంగంలో నిర్వహించాల్సిన పోరాటాల గురించి ప్రజలకు కార్మికులకు క్లుప్తంగా వివరించారు. ప్రధానంగా కార్మికులకు అనేక చట్టాలు ఉన్నప్పటికీ పరిశ్రమలు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. ప్రశ్నించే తత్వం, హక్కుల రక్షణకు నిలబడే విధంగా కార్మిక వర్గం తయారు కావాలన్నారు. కష్టజీవులు శ్రమజీవులు శ్రమించి జరుపుకునే పండుగ మేడే అని అన్నారు. కార్మిక చట్టాలను పాలకవర్గాలు పెట్టుబడిదారులకు అనుకూలంగా తయారు చేస్తున్నాయని ఆయన మండిపడ్డారు. ఈ సభలో సీఐటీయూ సీనియర్ నాయకులు పాండురంగారెడ్డి, నాయిని నరసింహారెడ్డి, పెన్షన్స్ జిల్లా నాయకులు రామారావు, మహిళా సంగం జిల్లా నాయకురాలు సునీత,స్థానిక సీఐటీయు నాయకులు శ్రీనివాస్ రెడ్డి,జార్జ్, వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులు, వివిధ కంపెనీల కార్మికులు, మహిళా కార్మికులు, బీరంగూడ వారోత్సవ కమిటీ సభ్యులు, కార్మికులు పెద్ద ఎత్తున ఈ సభలో పాల్గొన్నారు.



మాదారం జాతరలో ఎమ్మెల్యే పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని మాదారంలో ఆదివారం నిర్వహించిన భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవాలకు పటాన్చెరువు నియోజకవర్గ శాసన సభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భక్తి భావన వన ఆధ్యాత్మిక చింతన సమాజానికి ఎంతో మేలు చేస్తుందన్నారు. ఈ సందర్భంగా మాదారం సర్పంచ్ సరిత సురేందర్ గౌడ్, భ్రమరాంబ మల్లికార్జున స్వామి జాతర ఉత్సవ కమిటీ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కుంచాల ప్రభాకర్ బృందానికి స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచలు సరిత సురేందర్ గౌడ్, శివ రాజు, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ పార్టీ మాదారం గ్రామ శాఖ అధ్యక్షులు గణేష్, భీమ్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల దాహార్తిని తీర్చిన గూడెం మధుసూదన్‌రెడ్డి

- ఐలాపూర్‌తాండాలో సొంత నిధులతో బోరు



నవతెలంగాణ-అమీన్‌పూర్

సమాజ సేవలో అన్నకు తగ్గ తమ్ముడిగా పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి సోదరుడు గూడెం మధుసూదన్ రెడ్డి నిలుస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి తన వంతు సాయం అందిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు. అమీన్‌పూర్ మండల పరిధిలోని ఐలాపూర్ తండాలో వేసవి మూలంగా నీటి ఇబ్బంది తలెత్తడంతో.. గ్రామస్తుల కోరిక మేరకు తన సొంత నిధులతో గ్రామంలో బోర్ వేయించి మరోమారు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ బోర్‌ను ఆదివారం ఉదయం గ్రామస్తుల సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జీఎంఎస్ఆర్ మాట్లాడుతూ.. పటాన్చెరు శాసనసభ్యులు జిఎంఆర్ నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారన్నారు. కుల మతాలకు అతీతంగా అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నాం ‌న్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు సొంత నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. గ్రామంలో నీటి సమస్య పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందించిన జీఎంఎస్ఆర్‌ను గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రామచందర్, పరుశురాం, దిలీప్, రాజు, భాస్కరరావు, రామారావు, సాంబపాల్గొన్నారు.

వీఓఏలను ప్రభుత్వం చిన్నచూపు చూడటం తగదు



నవతెలంగాణ-జోగిపేట

ఐకేపీ వీఓఏల నిరవధిక సమ్మె ఆదివారానికి 21వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సీఐటీయూ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఐకేపీ వీఓఏల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూడడం తగదన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలన్నారు. సమస్యల సాధనకు దశలవారి కార్యాచరణ ప్రణాళికను తయారు చేస్తామన్నారు. పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఐకేపీ వీఓఏ ల అధ్యక్షులు మల్లన్న, వీఓఏలు ఆంజనేయులు విజయ, హర్ష, స్వప్న సునీత కవిత అనిత రేణుక మానస భాగయ్య, ఫహీం, అఫ్జర్, లాయక్, ఎం అశోక్, వాసవి బాలయ్య బి అశోక్, చంద్రిక, సువర్ణ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మ విగ్రహ ప్రతిష్టానకు రూ.25 వేల ఆర్థిక సాయం



నవతెలంగాణ-జోగిపేట

అందోల్ నియోజవర్గంలోని పుల్కల్ మండలం కోడూరు గ్రామంలో గల శ్రీ పోచమ్మ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ రూ.25 వేల ఆర్థిక సాయం అందించారు. ఆదివారం జరిగిన శ్రీ పోచమ్మ ప్రతిష్ఠ మహోత్సవానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దేవాలయాల నిర్మాణంతో ఆధ్యాత్మిక శోభ సిద్ధించడంతో పాటు ప్రశాంత వాతావరణం ఏర్పడుతుందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని పండుగలు, ఉత్సవాలకు పెద్దపీట వేస్తూ ప్రోత్సహిస్తున్నాడని తెలిపారు. అలయల అభివృద్ధికి తాను సంపూర్ణ సహకారం అందిస్తానని వెల్లడించారు. స్థానిక సర్పంచ్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తలారి కృష్ణ, ఆలయ ధర్మకర్త తిరుపతిరెడ్డి, ఏర్రారం గ్రామ సర్పంచ్ ప్రవీణ్ రెడ్డి,సుభాష్, శేషాద్రి, మల్లేష్,చంద్ర శేఖర్, నర్సింలు, ఉపేందర్, కృష్ణ,రవీందర్, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


నూతన వస్త్రధారణ వేడుకలో పాల్గొన్న సాగర్ షేట్కార్

నవతెలంగాణ-నారాయణఖేడ్

మండల పరిధిలోని మద్వార్ గ్రామానికి చెందిన మచ్కురి రవి పిల్లల నూతన వస్త్రధారణ కార్యక్రమంలో సాగర్ షేట్కార్ పాల్గొన్నారు. చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిష్టాగౌడ్, నర్సింలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ 3
మెదక్
సోమవారం 08 మే 2023



10న సిద్దిపేటలో సామాజిక తెలంగాణ పొలిటికల్ ఫ్రంట్ సదస్సు



నవతెలంగాణ - నిజాంపేట : సిద్దిపేటలో ఈ నెల 10వ తేదిన జరిగే సామాజిక తెలంగాణ పోలిటికల్ ఫ్రంట్ ఉమ్మడి జిల్లా అవిర్భావ సదస్సును విజయవంతం చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, బహుజన రాజకీయ సమితి రాష్ట్ర అధికార ప్రతినిధి భూంపల్లి మధు, డిబిఎఫ్ జిల్లా అధ్యక్షుడు దుబాషి సంజీవ్‌లు కోరారు. నిజాంపేట మండల కేంద్రంలో ఆదివారం కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా శంకర్, మధు, సంజీవ్‌లు మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితంగా ఎర్పడ్డ బౌగోళిక తెలంగాణలో సామాజిక న్యాయం అందని ద్రాక్షగా మారిందన్నారు. సామాజిక తెలంగాణా సాధన కొసం పొలిటికల్ ఫ్రంట్ ను ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికలలో పోటి చేసి దళిత బహుజనుల సత్తా చాటుతామన్నారు. సామాజిక తెలంగాణ కొసం మరో ఉద్యమం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలోనాయకులు రాజు లెనిన్, నగేష్ యాదవ్, నందన్న, రవితేజ , లెనిన్ రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ గుడి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొన్న బలగం సినిమా నటుడు



నవతెలంగాణ తూప్రాన్ రూరల్ మనోహరాబాద్

జడ్పీ చైర్ పర్సన్ రాకల హేమలత శేఖర్ గౌడ్ దత్తత గ్రామం గౌతోజిగూడలో ఎల్లమ్మ దేవాలయం నూతనంగా నిర్మించి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమానికి బలగం సినిమా నటుడు వాసుదేవరావు చౌదరి హాజరయ్యారు. గౌతోజిగుడలో పొగాకు నర్సింలు సత్యనారాయణ పాండుల ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయాన్ని నిర్మించారు. ఆదివారం విగ్రహ ప్రతిష్ట చేయడం చేశారు. అనంతరం నటుడిని శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్లు ఉప సర్పంచ్ ల ఫోరమ్ జిల్లా అధ్యక్షులు పంచమి రేణు కుమార్ వార్డు సభ్యులు ఆంజనేయులు మాజీ ఎంపీటీసీ నర్సయ్య నాయకులు స్వామి మహేష్ ఆనంద్ నర్సింహులు సాయిలు గ్రామస్తులు పాల్గొన్నరు.

మేడే స్ఫూర్తితో లేబర్ కోడ్‌ల రద్దుకు పోరాడాలి

- ప్రైవేట్, కార్పొరేట్లను పెంచి పోషిస్తున్న కేంద్ర ప్రభుత్వం
- సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్





నవతెలంగాణ-మెదక్ టౌన్

మేడే స్ఫూర్తిగా లేబర్ కోడ్ రద్దుకై కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ కోరారు. మెదక్ జిల్లా కేంద్రంలోని కేవల్ కిషన్ భవనంలో ఏర్పాటు చేసిన మేడే ముగింపు సభలో ముఖ్యఅతిథిగా మల్లికార్జున్ పాల్గొని ప్రసంగించారు. ముందుగా పాత బస్టాండ్ నుంచి పోస్టాఫీసు వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కార్మికులకు నష్టం చేసే విధానాలు ముందుకు తీసుకువచ్చి కార్మికుల నడ్డి విరుస్తుందని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లికార్జున్ అన్నారు. మేడే అంటే పని గంటలకు వెట్టి చాకిరికి వ్యతిరేకంగా పోరాటం చేసిన గొప్ప విప్లవ పోరాటమని గుర్తు చేశారు. కార్మిక పోరాటాలు నిర్వహించి సాధించుకున్న అనేక కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు అనుకూలంగా మలుస్తున్నారన్నారు. అనేక ప్రభుత్వ రంగ సంస్థలు ప్రయివేట్ శక్తులకు అప్పగిస్తూ చీకటిదారుల్లో వారితో దోస్తీ చేస్తుందన్నారు. మేడే స్ఫూర్తిగా కేంద్రం చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు, నూతనంగా తీసుకువచ్చిన 4 లేబర్ కోడ్‌ల రద్దుకు కార్మికులు పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి బస్వరాజ్, వ్యవసాయ కార్మిక సంఘం మల్లేశం, సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, నాయకులు ఏసు, బద్రి, అంజమ్మ, ప్రేమిల, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి పుస్తె మట్టెలు పంపిణీ



నవతెలంగాణ-చిలిపిచేడ్

మండల పరిధిలోని చండూరు గ్రామానికి చెందిన చాకలి శ్యామయ్య, మంజుల కూతురు స్వాతి వివాహానికి ఆదివారం చండూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపార వేత్త చౌటకూరి గోవర్ధన్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి బ్రదర్స్ పుస్తెమట్టెలు పంపిణీ చేశారు. అనంతరం చౌటకూరి గోవర్ధన్ రెడ్డి బ్రదర్స్ మాట్లాడుతూ నిరు పేదలకు అండగా ఉంటానన్నారు. మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని మున్ముందు మరెన్నో చేపడతామని తెలిపారు.

అడ్మిషన్లకై ప్రచారాలు నిర్వహిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి

ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్



నవ తెలంగాణ-సిద్దిపేట

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా జిల్లావ్యాప్తంగా కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లకై ముందస్తు ప్రచారాలు నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకొని, వారి గుర్తింపులు రద్దు చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్దన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, వర్కింగ్ అధ్యక్షులు రామగళ్ల నరేష్‌లతో కలిసి మాట్లాడారు. విద్యా సంవత్సరం ముగిసి పక్షం రోజులు కాకముందే రాబోయే విద్యా సంవత్సరానికి మే1 నుంచే జిల్లా వ్యాప్తంగా కొన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్య వ్యాపారానికి తెర లేపాయన్నారు. విద్యాసంస్థల యాజమాన్యం కూడా తీరు మార్చుకోవాలని, జూన్ మొదటి వారంలో విద్యా సంవత్సర కార్యకలాపాలు చేసుకోవాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆయా పాఠశాలలపై భౌతిక దాడులకు వెనుకాడబోమని వారు హెచ్చరించారు.

చిరు వ్యాపారులపైకి దూసుకెళ్లిన కారు

- మహిళ మృతి
- ముగ్గురికి గాయాలు







నవతెలంగాణ-రామాయంపేట

పొట్టకూటి కోసం పండ్లమ్ముకుంటున్న చిరు వ్యాపారులపైకి కారు దూసుకెళ్లడంతో ఓ మహిళ మృతి చెందగా, మరో ముగ్గురికి తీవ్ర గాయాలైన ఘటన రామాయంపేట పట్టణంలో జరిగింది. పోలీసులు, బాధితుల కథనం ప్రకారం పట్టణంలోని బస్టాండ్ కు ఎదురుగా మామిడి పళ్ళు, జామ పళ్ళు, దోసకాయలు అమ్ముకుని జీవనం సాగిస్తున్న చిరు వ్యాపారుల పైకి, రోడ్డుపై వెళ్తున్న టీఎస్ 35 టి 7765 నంబరు కారు వేగంగా వచ్చి అకస్మాత్తుగా దూసుకెళ్లింది. ఈ ఘటనలో మండల పరిధిలోని డి. ధర్మారం గ్రామానికి చెందిన పున్న రేణుక (55) అక్కడికక్కడే మృతి చెందింది. పట్టణానికి చెందిన జలగడుగుల సత్యం కాళ్లపై నుండి కారు వెళ్ళడంతో తీవ్ర గాయాలయ్యాయి. కామారెడ్డి జిల్లా బిక్కనూర్ మండలం బాగిర్తి పల్లి గ్రామానికి చెందిన కొటారి గంగమని, రంకులకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిని 108 వాహనంలో రామాయపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తున్నారు. మృతి చెందిన పున్న రేణుకను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రి తరలించారు. అజాగ్రత్తగా కారు నడిపి ప్రమాదానికి కారణమైన ఎర్రోళ్ల దుర్గాప్రసాద్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రామాయంపేట ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

మాలలు రాజకీయ శక్తిగా ఎదగాలి

మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్



నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలము పరిదిలోని ఇటిక్యాల గ్రామంలో మాల మహానాడు రాష్ట్ర యువజన నాయకులు మన్నే కృపానందం అధ్వర్యంలో ఆదివారం మాల మహానాడు గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జాతీయ నాయకులు తుమ్మ శ్రీనివాస్, ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మాలలు అన్ని రంగాలలో రాణించాలన్నారు. ఆర్థికంగా, సామాజికంగా ఎదిగి రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. మాలలు అంటే ఒక అసామాన్య శక్తి,మాలలు అంటే మల్ల యోధులు పోరాట స్ఫూర్తికి నిదర్శనమని, మాలలు దేశానికే ఆదర్శ ప్రాయులన్నారు. జగదేవపూర్ మండల అధ్యక్షులు తలారి శివలింగం అధ్యక్షతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా తుమ్మ రాజు యువజన అధ్యక్షులుగా తుమ్మ మధు గార్లని ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో సిద్ధిపేట జిల్లా ఉపాధ్యక్షులు తోగరి రమేష్, జగదేవపుర్ మండల, గౌరవ అధ్యక్షులు దోమ నర్సింలు, తుమ్మ కుమార్, మండల ఉపాధ్యక్షులు తుమ్మ భాస్కర్,ఆరిగే భాను, ఇటిక్యాల గ్రామ గౌరవ అధ్యక్షులు తుమ్మ మీనయ్య,తుమ్మ మల్లయ్య, మండల ప్రధాన కార్యదర్శి ఎర్రవల్లి శేఖర్ ,చంటి, తదితరులు పాల్గొన్నారు.


వైభవంగా పెద్దమ్మ తల్లి బోనాల ఊరేగింపు



నవతెలంగాణ జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో ముదిరాజుల కుల దైవమైన పెద్దమ్మ ఆలయం వద్ద పెద్దమ్మ తల్లికి బోనాల సమర్పించి ఆదివారం కళ్యాణోత్సవం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, నాచారం దేవాలయం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ఆధ్యాత్మికత పెంచుకోవడం వల్ల మనశ్శాంతి దొరుకుతుందన్నారు. మండల కేంద్రంలో ముదిరాజులంతా ఏకమై ఇంత పెద్ద ఎత్తున పండుగలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరిని ఆయురారోగ్యాలతో ఉండేవిధంగా దీవించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు రాగుల రాజు, గౌరవాధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్, యువజన విభాగం అధ్యక్షులు హేమ సురేష్, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు కొన్నే జయమ్మ ముదిరాజ్, వార్డ్ సభ్యులు స్థానిక ఉపాసర్పంచ్ బింగి మల్లేష్, జగదేవపూర్ గ్రామ సంఘం నాయకులు, కులస్తులు మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

చిత్రంతో ఘన నివాళుర్పించిన రామకోటి



నవ తెలంగాణ-గజ్వేల్

శ్రీరామకోటి భక్త సమాజం ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ఆదివారం ఆయన చిత్రపటానికి ఘన నివాళులు అర్పించారు. రాష్ట్రస్థాయి కళారత్న అవార్డ్ గ్రహీత రామకోటి రామరాజు సబ్బుబిళ్ల మీద అల్లూరి చిత్రాన్ని చిత్రించారు. ఈ సందర్భంగా రామకోటి మాట్లాడుతూ తెలుగు వీరలేవరా అంటూ తెలుగు హృదయాల్లో దేశభక్తిని నింపి, బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన మన్యం విప్లవ వీరుడు, యువతకు స్ఫూర్తి ప్రధాత అల్లూరి సీతారామరాజు అన్నారు.

రాంపూర్ కోటిలింగాల గుడి ఫంక్షన్ హాల్లో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-తొగుట : రాంపూర్ కోటిలింగాల గుడి పంక్షన్ హాల్‌లో సోమవారం బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళన నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాకారం చేసుకోవడంతో పాటు టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్ పార్టీగా మార్చుకొని సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశ రాజకీయాల్లో క్రియాశీలక పాత్ర పోషిస్తున్న సందర్భంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల బీఆర్ఎస్ శ్రేణుల ఆత్మీయ సమ్మేళనం రాంపూర్ కోటిలింగాల గుడి ఆవరణలోని ఫంక్షన్ హాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులు, నామినేటెడ్ ప్రతినిధులు, మండల వైస్ ఎంపీపీ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు, కో ఆప్షన్ సభ్యులు, తాజా, మాజీ ఎంపీటీసీలు, సర్పంచుల ఫోరం అధ్యక్షులు, తాజా, మాజీ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, సొసైటీ చైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు, రైతుబంధు మండల, గ్రామాల అధ్యక్షులు, సభ్యులు, మండల బీఆర్ఎస్ పార్టీ, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దు



నవతెలంగాణ-తొగుట

రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని టీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు సిలివేరి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని జప్తి లింగారెడ్డి పల్లి గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం అమ్ముకోవాలని సూచించారు .రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరకు ధాన్యం విక్రయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బక్క కనకయ్య, ఐకెపి సిబ్బంది, రైతులు తదితరులు ఉన్నారు.

పోచమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్సీ



నవ తెలంగాణ-కొండపాక

కుకునూరుపల్లి మండల పరిధిలోని కోనాయిపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పోచమ్మ దేవాలయంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , ఉమ్మడి కొండపాక మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నూనె కుమార్ యాదవ్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అమరేందర్, తొగుట సిఐ కమలాకర్, స్థానిక సర్పంచ్ మిట్టపల్లి వసంత రుషి, ఎర్రవల్లి ఎంపిటిసి ప్రణవి, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

30 మందికి గాయాలు



నవతెలంగాణ-జోగిపేట

అందోల్-జోగిపేట మున్సిపాల్టీలో ఓ పిచ్చి కుక్క ఆదివారం స్వైర విహారం చేసి.. సుమారుగా 30 మందిని గాయపరిచింది. శనివారం రాత్రి, ఆదివారం ఉదయం జోగిపేట పట్టణంలోని అన్ని వీధుల్లో పిచ్చి కుక్క తిరుగుతూ సుమారుగా 30 మందిని కరిచింది. కాగా గాయపడ్డ వారికి జోగిపేట ప్రభుత్వ హాస్పిటల్‌లో చికిత్సలు చేయిస్తున్నారు. తీవ్ర గాయాలైన వారిని మెరుగైన చికిత్స కోసం సంగారెడ్డి ప్రభుత్వ హాస్పిటల్ తరలించారు. అయితే ఈ పిచ్చి కుక్క దాడితో జోగిపేట పట్టణ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మున్సిపల్ అధికారులు స్పందించి కుక్కల దాడి నుంచి ప్రజలను కాపాడాలని 14 వ వార్డు కౌన్సిలర్ దుర్గేష్ డిమాండ్ చేశారు. వార్డు పరిధిలో సుమారుగా 12 మందిని కరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణం మొత్తం చాలామందిని కరిచిందన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



నవ తెలంగాణ మిరుదొడ్డి

రైతులు గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ పెద్ది కవిత, మల్లన్న గారి శాంతమ్మ, ఎంపీటీసీ మంజులత అన్నారు. ఆదివారం అక్బర్‌పేట భూంపల్లి మండలం రుద్రారం, మిరుదొడ్డి మండలం కొండాపూర్ గ్రామాల్లో ఐకేపీ కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను రైతులు సద్విని చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం 2060 ఏ గ్రేడ్ ధాన్యాన్ని నేరుగా గ్రామంలోనే కొనుగోలు చేస్తుందని సూచించారు. రైతులు అదే పడకుండా ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సూచించారు. కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాలో నేరుగా డబ్బులు జమ చేయబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కృష్ణారెడ్డి సీసీలు భాస్కర్ గ్రామస్తులు బిక్షపతి, వెంకట్, యావరెడ్డి, ఐకెపి సిబ్బంది వినోద, జమున మరియు వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2000-2001 పదవ తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమెంటులతో ఘనంగా సత్కరించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో సర్పంచ్ దుబ్బుడు దీపిక వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు 22 సంవత్సరాల తర్వాత కలుసుకొని తమ చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులను శాలువా మెమొంటులతో సత్కరించుకోవడం ఎంతో గొప్ప విషయమని ఆమె కొనియాడారు పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం ఉంటుందని ప్రకటించడం అభినందనీయమని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు ఉపసర్పంచ్ పోతరాజు మధు ఉపాధ్యాయులు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని పాములపర్తి గ్రామానికి చెందిన శ్రీగిరిపల్లి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందాడు. ఆదివారం బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండలాధ్యక్షులు మేకల కనకయ్య ముదిరాజ్ మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఆయనతో పాటు చెక్కల నర్సింలు, శ్రీగిరిపల్లి మల్లేశ్ మహేష్, మల్లేశ్, నాగరాజు తదితరులున్నారు.

రేబర్తి మాతమ్మ పండగకు హాజరైన జెడ్పీటీసీ



నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని రేబర్తి గ్రామంలో జరుగుతున్న మాతమ్మ పండుగకు మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేబర్తి గ్రామ ప్రజల కోరిక మేరకు గ్రామంలో ఎల్లమ్మ పండుగ మాతమ్మ పండుగలకు హాజరైనట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

ఘనంగా బుద్ధ పౌర్ణమి సాముహిక ధ్యానం



నవతెలంగాణ-తొగుట

ఘనంగా బుద్ధ పౌర్ణమి సాముహిక ధ్యానం చేశారు. ఆదివారం మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర పిరమిడ్ ధ్యాన మందిరంలో బుద్ధ పౌర్ణమి సందర్భంగా సాముహిక ధ్యానం నిర్వహించారు. హనుమాన్ దీక్ష స్వాములకు అన్న ప్రసాద వితరణ చేశారు.

ఎంపీని కలిసిన ఉమ్మడి మండల ఏకలవ్య సంఘం సభ్యులు



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఉమ్మడి దౌల్తాబాద్ మండలానికి చెందిన ఏకలవ్య సంఘం సభ్యులు ఆదివారం ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిని రాయపోల్ మండల పరిధిలోని చిన్న మాసన్ పల్లి గ్రామంలో కలిసి వినతపత్రం అందజేశారు. ఉమ్మడి మండల ఏకలవ్య సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేయాలనీ ఎంపీని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బిక్షపతి, ఉపాధ్యక్షుడు శంకర్ పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో ఎంపీ ఎమ్మెల్యే



నవ తెలంగాణ - న్యాల్ కల్

మండలంలోని గణేష్‌పూర్ గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి కుమారుడు అనిల్‌రెడ్డి వివాహ వేడుకలకు జహీరాబాద్ ఎంపీ బిబి పాటిల్, ఎమ్మెల్యే మాణిక్‌రావు, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, రాష్ట్ర మైనార్టీ కమిటీ సభ్యులు తన్వీర్, సి డి సి చైర్మన్ ఉమకాంత్ పాటిల్, న్యాల్ కల్ మండల బీఆర్ఎస్ నాయకులు భాస్కర్ , విశ్వనాథ్ , గౌస్ హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



సిద్దిపేట అర్బన్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

సిద్దిపేట అర్బన్ మండలం ప్రెస్‌క్లబ్ వర్కింగ్ జర్నలిస్టుల నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అర్బన్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా బైరి సతీష్ (ఆంధ్రజ్యోతి), కార్యదర్శిగా గుజ్జరి అరుణ్ కుమార్ (నవతెలంగాణ), కోశాధికారిగా బొగ్గుల సంతోష్ కుమార్ (సాక్షి) గౌరవ సలహాదారుగా పోతురాజు రమేష్ (నమస్తే తెలంగాణ) ఉపాధ్యక్షులుగా మరుపల్లి స్వామి గౌడ్ (ప్రజాపక్షం), సహాయ కార్యదర్శిగా రామ సాగరం జైపాల్ రెడ్డి (మనం) కమిటీ సభ్యులుగా జొంగోని నరేష్ గౌడ్ (సిటీ చానల్) బండి పల్లి శ్రీనివాస్ గౌడ్ (అవని), కేమ్మసారం శ్రీనివాస్ (మన తెలంగాణ), జవ్వాజి మహేష్ (సూర్య), అందే అంకుష్ (జనం సాక్షి) భూంపల్లి శ్రీకాంతు (వెలుగు), మట్టే రమణారెడ్డి (ఈనాడు)లను ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ అర్బన్ ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తమవంతుగా కృషి చేస్తామని తెలిపారు.

నిధులు నియమకాల పేరట నిరుద్యోగులను మోసం చేస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-గజ్వేల్ : నిధులు, నిధులు నియామకాల కోసం ఎన్నో పోరాటాలు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకుంటే మోడీ, కేసీఆర్‌లు కలిసి దేశాన్ని రాష్ట్రాన్ని దోచుకు తింటున్నారని గజ్వేల్ కాంగ్రెస్ ఇన్చార్జి ప్రమోద్ తెలిపారు. గజ్వేల్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉన్నతమైన చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మారి ఉపాధి కోసం ఆటోలు టీ కొట్టులు టిఫిన్ సెంటర్లను నిర్వహించుకుంటున్నారన్నారు. నిరుద్యోగుల భవిష్యత్తు కోసం సరూర్‌నగర్‌లో జరగబోయే నిరుద్యోగ యువత సంఘర్షణ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి నివాసంలో వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు నక్క రాములు, ఆంజనేయులు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాలరాస్తున్న మోడీ ప్రభుత్వం

- కార్మికుల ఐక్యత కొనసాగిస్తేనే మనుగడ
- ప్రభుత్వాలపై పోరాటాలకు సిద్ధం కావాలి
- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి









నవ తెలంగాణ కొమురవెల్లి

దేశంలో మోడీ, రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వాలు కార్మిక చట్టాలను కాలరాస్తున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి అన్నారు. ఆదివారం మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిబిరం వద్ద అంబలి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను హరిస్తున్నాయని తెలిపారు. కార్పొరేట్ కంపెనీలకు అనుకూలమైన నిర్ణయాలను తీసుకొని ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నా ఈ ప్రభుత్వాలకు బుద్ధి చెప్పాలని తెలిపారు. ఎర్ర జెండా ఆధ్వర్యంలో ఎన్నో కార్మిక హక్కులు సాధించుకున్నమని కార్మికులు ఏకమై చేసినపోరాటాల ఫలితమే ఎనిమిది గంటల పని దినాలనీ గుర్తు చేశారు. యాజమాన్యాలకు అనుకూలమైన నిర్ణయాలు చేస్తున్న ప్రభుత్వాలపై కార్మికులు ఐక్యంగా పోరాడి భక్తులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. కార్మికులంతా ఐక్యత కొనసాగిస్తూనే మనుగడ సాధ్యమవుతుందని చెప్పారు. అన్ని వర్గాల కార్మికులు రానున్న రోజుల్లో ఎర్రజెండా ఆధ్వర్యంలో కార్మిక హక్కుల కోసం పోరాటాలకు సంసిద్ధం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రామ్ సాగర్ సర్పంచ్ రవీందర్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సనాది భాస్కర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి ,మత్స్య కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ తేలు ఇస్తారి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బక్కిలి బాలకిషన్ నాయకులు ఎల్లయ్య తాడూరి మల్లేశం ఆరుట్ల రవీందర్ నీల బిక్షపతి దయానంద్, కిషన్, నరసింహులు, దాసరి మహేష్ తదితరులు పాల్గొన్నారు

నవతెలంగాణ-దుబ్బాక : సీఐటీయూ ఆధ్వర్యంలో దుబ్బాక పట్టణ కేంద్రంలో వారం రోజులపాటు అంబలి పంపిణీ, బతుకమ్మ కోలాటం, ముగ్గుల పోటీలు, చిన్నారుల డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ నెల 1న మొదలైన మేడే వారోత్సవాలు ఆదివారం ముగింపు సందర్భంగా చికాగో అమరవీరుల శిబిరం నుంచి దుబ్బాక పురవీధుల గుండా బస్టాండ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు జి.భాస్కర్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నది సీఐటీయూ మాత్రమేనని స్పష్టం చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన మేడే వారోత్సవాల్లో భాగంగా సీఐటీయూ దుబ్బాక టౌన్ కమిటీ బాధ్యత తీసుకొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిందన్నారు. సహకరించిన దుబ్బాక పట్టణానికి చెందిన చిరు వ్యాపారస్తులకు, మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చి ర్యాలీలో పాల్గొన్న కార్మికులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇకనుంచి ప్రతి ఏటా మేడే ను పురస్కరించుకొని మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు చంద్రారెడ్డి, దుబ్బాక టౌన్ ప్రెసిడెంట్ కొంపల్లి భాస్కర్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు నవీన, సీఐటీయూ నాయకులు బత్తుల రాజు, మల్లేశం, శ్రావణ్, నర్సింలు, కార్మికులు యాదగిరి, రాములు, సాజిద్, మోహన్‌రెడ్డి, కనకరాజు, మహేష్, పలువురు పాల్గొన్నారు.

మే డే స్ఫూర్తితో కార్మిక ఉద్యమాలు

సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య

నవ తెలంగాణ -గజ్వేల్

మేడే అమరవీరుల స్పూర్తితో కార్మిక సమస్యలపై ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని సీఐటీయూ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య అన్నారు. ఈ నెల ఒకటి నుంచి 7వ తేదీ వరకు మేడే వారోత్సవాలు నిర్వహించారు. ఆదివారం ముగింపు సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల పని గంటలు పెంచడంతో పాటు సంక్షేమ పథకాలు తొలగించారని తెలిపారు. కార్మిక చట్టాలు రద్దుచేసి కోడ్లను రూపొందించారని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి సాధించుకున్న చట్టాలను మోడీ ప్రభుత్వం రద్దు చేసిందని విమర్శించారు. భారతదేశంలో హిందువులు అంటే అంబానీ ఆధానీలు మాత్రమే మోడీకి కనబడుతున్నారని కార్మికులు పేదలు కనబడటం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు రూ.26 వేల వేతనాలు అమలు చేయాలని, గుర్తింపు కార్డులు,పెండింగ్లో ఉన్న వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్యదర్శుల సమ్మెతో గత నాలుగు నెలలుగా కొన్ని గ్రామపంచాయతీలో వేతనాలు రాలేదని అన్నారు కార్మిక సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేనియెడల మేడే స్ఫూర్తితో పంచాయతీ కార్మికులు సమ్మెకు సిద్ధమవుతున్నారని అన్నారు. మేడే వారోత్సవాలు సందర్భంగా కార్మికులతో ఆటపాట సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రంగారెడ్డి నర్సింలు, ఎల్లం, స్వామి నగేష్, వెంకట చారి, కనకవ్వ, నాంపల్లి పోచయ్య యాదగిరి ,మల్లయ్య మైసయ్య ,బిక్షపతి,శ్రీనివాస్ మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-చేర్యాల : మేడే పోరాట స్ఫూర్తిని నేటితరం కార్మికులు అన్వయించుకొని పోరాటాలు చేయాలని శ్రామిక మహిళ జిల్లా నాయకురాలు దాసరి కళావతి పిలుపునిచ్చారు. మేడే వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం మేడే ప్రతిమను దాసరి కళావతికి చేర్యాల మేడే ఉత్సవ కమిటీ మండల నాయకులు బహుకరించారు. ఈ సందర్భంగా దాసరి కళావతి మాట్లాడుతూ ఆధ్యాత్మిక మూఢనమ్మకాలు చలామణి అవుతున్న ఈ ఆధునిక సమాజంలో మేడే చరిత్రను కేంద్ర ప్రభుత్వం కనుమరుగు చేయాలని తలపెట్టినప్పటికీ మేడే స్ఫూర్తిని కార్మికులకు, ప్రజలకు ఎనిమిది గంటల పని దినాన్ని సాధించుకున్న పోరాట స్ఫూర్తిని నేటితరం ప్రజలకు కార్మికులకు తెలియజెప్పడం కోసమే ఈ మేడే వారోత్సవాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాంటి కార్యక్రమాలు మునుముందు ఘనంగా నిర్వహించాలని కోరారు. ఆనాడు ఎనిమిది గంటల పని కోసం పోరాడి అమరులైన కార్మికుల స్ఫూర్తిని మరొక్క సారి స్మరించుకుంటూ నేటి పాలకులు అనుసరిస్తున్న విధానాలపై ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. అనంతరం అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కొంగరి వెంకట మావో బోయిని మల్లేశం, మేడిపల్లి చందు, పోలోజు శ్రీహరి, ముస్త్యాల ప్రభాకర్, ధోనికల కనుకవ్వ, ఇప్పకాయల శోభ, ఎండి కరీం, ఆముదాల నర్సిరెడ్డి, రాళ్ల బండి భాస్కర్, రేపాక కుమార్, రంజిత్ రెడ్డి, రణం నర్సింహులు, ఎర్రబోసు అశోక్, ఇప్పకాల రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహన్ని తొలగించడం సిగ్గుచేటు



పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్

నవతెలంగాణ-మిరుదొడ్డి

ధర్మారం గ్రామంలో ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహన్ని ఎత్తుకెళ్ళడం సిగ్గుచేటని పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మండిపడ్డారు. మిరుదొడ్డి మండలం ధర్మారం గ్రామంలో ప్రతిష్టించిన అంబేద్కర్ విగ్రహన్ని ఎత్తుకెళ్లడం దుర్మార్గం అన్నారు.1978లో ఇందిరా గాంధీ హయంలో సర్వే నెంబర్ 18లో దళితులకు ప్రభుత్వం ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చారని, ఎస్సీలకు ఇచ్చిన ఇళ్ళ స్థలాలను అమ్మకోగా 400 గజాల స్థలం కమ్యూనిటీ హల్ కోసం కేటాయించిన మిగులు 19, 20 ప్లాట్‌లో ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి నాడు విగ్రహన్ని ఏర్పాటు చేసుకొని జయంతి జరిపారని గుర్తుచేశారు. రాత్రికి రాత్రి గ్రామంలోని కొంతమంది గుర్తు తెలియని దుండగులు అంబేద్కర్ విగ్రహన్ని ఎత్తుకెళ్ళడం సిగ్గు చేటన్నారు. అంబేద్కర్ విగ్రహన్ని ఎత్తుకెళ్ళడాన్ని నిరసించిన 28 మంది దళితులపై బనాయించిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లావ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

పోతారాం(జే) గ్రామంలో బొడ్రాయి ప్రతిస్టాపన



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం పోతారం (జే) గ్రామంలో బొడ్రాయి పండుగ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బొడ్రాయి, భూలక్ష్మి, మహాలక్ష్మి, కనక దుర్గ దేవత, నాభిశీల ప్రతిష్ట వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులను బొడ్రాయి ప్రతిష్ట నిర్వాహకులు ఆహ్వానించి వేద పండితులతో ప్రత్యేక పూజలు చేసి, బండి కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో శాలువాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మెన్ బొలిశెట్టి శివయ్య, అక్కన్నపేట, గుడాటిపల్లి సర్పంచ్‌లు, ముత్యాల సంజీవ రెడ్డి, బద్దం రాజిరెడ్డి, మండల అధ్యక్షుడు జంగపెల్లి ఐలయ్య, బంక చందు, సింగిల్ విండో డైరెక్టర్స్ బండి కుమార్ గౌడ్, బుర్ర ప్రభాకర్ గౌడ్, కల్లేపల్లి వెంకటస్వామి, వాసల రాజు, వాసాల లింగయ్య, వనం సంపత్, రంగు యాదగిరి, బంక మల్లయ్య, బండి సురేష్, నాగార్జున్, లింగాల స్వామి, ఎండి హాజీ మియా, తదితరులు పాల్గొన్నారు.

గొల్ల కురుమల అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వం



నవతెలంగాణ-దుబ్బాక

గొల్ల కురుమల ఆర్థిక అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దినబోయిన శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఆదివారం దుబ్బాకలో ఆయన మాట్లాడారు. త్వరలోనే తెలంగాణ సర్కారు రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం చేపడుతుందన్నారు. లబ్దిదారులు కుల ధ్రువీకరణ, దరఖాస్తు పత్రాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, జిల్లా మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డిలకు ధన్యవాదాలు తెలిపారు.

మహేందర్ కుటుంబానికి అండగా ఉంటాం



మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి.


నవతెలంగాణ-తొగుట

విద్యుత్ ప్రమాదంలో మరణించిన బండారు పల్లికి చెందిన బుచ్చక్క మహేందర్ కుటుంబానికి అండగా ఉంటామని మెదక్ పార్లమెంటు సభ్యులు, సిద్ది పేట జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కొత్త ప్రభా కర్ రెడ్డి హామీ ఇచ్చారు. బండారు పల్లిలో మహేందర్ భార్య భాగ్యలక్ష్మిని పరామర్శించి రూ.20 వేలు ఆర్థిక సహాయం అందించారు. విద్యుత్ ప్రమాదం నుంచి మహేందర్ బయట పడుతాడని భావించామని, ఆయనను కోల్పోవడం బాధాకరమన్నారు.

గోవర్ధనగిరి సర్పంచ్ పరామర్శించిన ఎంపీ

అనారోగ్యంతో బాధపడుతున్న మండలంలోని గోవర్ధనగిరి సర్పంచ్ తోయేటి ఎల్లంను సిద్దిపేటలో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్యం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి,సొసైటీ చైర్మన్ కె హరికృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ దోమల కొమురయ్య, సర్పంచ్‌లు సిరినేని గోవర్ధన్ రెడ్డి, కుంభం శారదా రఘోత్తమ్ రెడ్డి, బొడ్డు నర్సింలు, ఎంపీటీసీలు కంకణాల నర్సింలు, వేల్పుల స్వామి, కో-ఆప్షన్ సభ్యులు ఎండీ కలీమొద్దీన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంది రాంరెడ్డి, నాయకులు చిలువేరి రాంరెడ్డి, చిలువేరి మల్లారెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య రమేష్, ఎల్లం, పరమేశ్వర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డి, బైరాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పదవ తరగతి స్నేహితుడికి ఆర్థిక సహాయం



నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్

హుస్నాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94వ సంవత్సర 10వ తరగతి విద్యార్థులు తన తోటి స్నేహితుడు ఎగ్గోజు వెంకటేశ్వర చారి అనారోగ్యం గురికాగా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందించారు. తోటి స్నేహితుడికి ఆర్థికంగా భరోసా ఇచ్చేందుకు పదవ తరగతి విద్యార్థులు ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జి కిరణ్, యాస శ్రీనివాస్, గోపి, శ్రీనివాస్ రెడ్డి, శంకర్, లక్ష్మణాచారి, కే శ్రీనివాస్, రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

బాల్య మిత్రునికి అర్థిక సహాయం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండల పరిధిలోని అంక్షాపూర్ గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మడిపల్లి రాజలింగం మరణించాడు. నర్మెట గ్రామంలో చదువుకున్నప్పటి తోటి మిత్రులు విషయం తెలుసుకొని ఆదివారం రాజలింగం ఇంటికి వచ్చి అతని భార్య పిల్లలను పరామర్శించి అతని భార్య పిల్లలకు రూ. 25 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ-కొమురవెల్లి

మండలంలోని గౌరాయపల్లి గ్రామానికి చెందిన తాడూరి అరుణ అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం మెదక్ జిల్లా డీసీసీబీ బ్యాంక్ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి మృతురాలి కుటుంబానికి రూ 5 వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ధమ్మక్కపల్లి గ్రామ సర్పంచ్ నీల మల్లేశం, వికాస్‌రెడ్డి బాలకృష్ణ గౌడ్, సుక్క సుదర్శన్ పాల్గొన్నారు.

కాన్గల్ గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే పర్యటన



నవతెలంగాణ-తొగుట

బండారుపల్లి గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు ప్రశాంత్, కాన్గల్ గ్రామానికి చెందిన మరుపల్లి లచ్చ గౌడ్ కుమార్తె శ్రావణిల నిశ్చితార్థ వేడుకలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు హాజరయ్యారు. అనంతరం గ్రామ బీజేపీ కార్యకర్త గౌరని నర్సింలు, చింతమడక అజయ్ ఇంటికి వెళ్లి తేనేటి విందులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఐలిగొండ చంద్రశేఖర్ గౌడ్, గుడికందుల గ్రామ ఉప సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి, మరుపల్లి రాజు గౌడ్, తరిగొప్పుల స్వామి, మరుపల్లి నాగరాజు గౌడ్,మరుపల్లి మల్లేశం గౌడ్, మరుపల్లి సురేష్ గౌడ్, కంచర్ల చైతన్య, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ముప్పును అరికడతారా?

పక్క రాష్ట్రాల నుంచి బీటీ-3 పత్తి

సమీపిస్తున్న ఖరీఫ్ సీజన్

నవతెలంగాణ- గజ్వేల్



ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి మరో నెల రోజులు మాత్రమే ఉన్నందున బీటీ త్రీ విత్తనాలు చెక్పోస్టులు దాటి వస్తున్నా ప్రభుత్వం ఏ మాత్రం పట్టించుకోవడం లేదు. గతంలో సైతం బీటీ త్రీ విత్తనాలు ధరలు పలికాయి. పక్క రాష్ట్రాల నుండి ఇక్కడికి తీసుకొచ్చి విక్రయిస్తున్నారు. పోలీస్ అధికారులు వ్యవసాయ అధికారులు తనిఖీలు చేసిన గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు జోరుగా జరిగే అవకాశం ఉంది. గత సంవత్సరం అనేక కేసు నమోదు కావడంతో కొంత వరకు అరికట్టిన గుట్టు చప్పుడు కాకుండా క్షేత్రస్థాయిలో ఉన్న సంబంధాలు బీటీ త్రీ విత్తనాలు విక్రయించుకున్నారు. గజ్వేల్ ప్రాంతం బీటీ త్రీ పత్తి విత్తనాలకు హబ్బుగా మారిందని చెప్పాలి. ప్రభుత్వ అనుమతి లేని బీటీ-3 పత్తి విత్తనం ముప్పు ఈసారి కూడా పొంచి ఉంది. విత్తనాల విక్రయ సీజన్కు కొద్ది రోజులే ఉండటంతో అక్రమార్కులు చెలరేగిపోయే అవకాశముంది. ఏటా కేసులు నమోదవుతున్నా తీరు మారటం లేదు. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమంగా దిగుమతి చేసుకొని అధిక ధరలకు రైతులకు అంటగడుతున్నారు. ఈ వ్యాపారుల నిర్వాకంతో ఆరేళ్ల క్రితం వరకు ప్రతీ వానాకాలం సీజన్లో బీటీ పత్తి విత్తనాల బ్లాక్ మార్కెట్ రైతులకు తలనొప్పిగా ఉండేది. గతంలో రూ.930కి విక్రయించాల్సిన విత్తన ప్యాకెట్లను రూ.3 వేలకుపైగా విక్రయించి లక్షలు దండుకున్నారు. శాస్త్రీయంగా అన్నిరకాల విత్తనాలు ఒకే రకమైన ఫలితాలనిస్తుండగా వ్యాపారులు మాత్రం వ్యూహాత్మంగా కొన్ని రకాలను ఎంపిక చేసి అధిక దిగుబడి వస్తుందని రైతులకు మాయమాటలు చెబుతున్నారు. బీటీ పత్తి విత్తనాల్లో అక్రమార్కులకు పాల్పడి గతంలో లక్షలు గడించిన వ్యాపారులు, దళా రులు రూటు మార్చి దందా చేస్తున్నారు. అనుమతిలేని 'బీటీ-3' విత్తనాలను రైతులకు అంటగడుతున్నారు. ఈ విత్తనాలను వేస్తే 'బీటీ-2' కంటే తెగుళ్లను సమర్థవంతంగా ఎదుర్కోవడమే కాకుండా కలుపు ఉండదని నమ్మబలుకుతున్నారు. ఉన్నాయి. నిజానికి బీటీ-2 విత్తన ప్యాకెట్ ధర రూ.853లు. కానీ అనుమతిలేని బీటీ-3 విత్తనా లను రెట్టింపు ధరకు విక్రయిస్తున్నారు. గత సంవత్సరం జిల్లాలో 1.50 లక్షల పైచిలుకు ఎక రాల్లో పత్తి సాగులోకి వస్తే ఇందులో 20 శాతాని కిపైగా 'బీటీ-3' వేసినట్లు అధికారులు అంచనా వేశారు. ఈ విత్తనం వేసిన రైతుల అంచనాలు తలకిందులయ్యాయి. ఎడతెరిపిలేని వర్షాలు, ముసురు పరిస్థితుల్లోనూ బీటీ-2' విత్తనం రైతులకు తీసుకువచ్చేవారు. మోస్తరు దిగబడులను మాత్రం వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. అందుకు భిన్నంగా 'బీటీ-3 విత్తనం మొక్కలు ఎదగకపోవడమే కాకుండా కాయలురాలేదు.. కలుపు పేరుకుపోయి ఎన్ని మందులు చల్లిన చేసినా అదుపులోకి రాక రైతులు పంటలను వది లేయాల్సిన పరిస్థితి నెలకొన్న ఘటనలు అనేకం ఉన్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి మార్కెట్లోకి బీటీ త్రీ తీసుకొచ్చే అవకాశం ఉంది.

గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లో..

గజ్వేల్ వ్యవసాయ సబ్ డివిజన్లో గజ్వేల్ సాధారణ సాగు 16,302 కాగా, 14,736 ఎకరాల్లో సాగు చేశారు. కొండపాక మండలంలో సాధారణ సాగు 6906 కాగా 7,275 సాగు చేశారు. జగదేపూర్ మండలంలో సాధారణ సాగు 18000 కాగా 17,581 సాగు చేశారు. మర్కుకు మండలంలో సాధారణ సాగు 6200 కాగా 5,426 సాగు చేశారు. ములుగు మండలంలో సాధారణ సాగు 1776 కాగా 1876 సాగు చేశారు. వర్గల్ మండలంలో సాధారణ సాగు 3000 కాగా 3,121 ఎకరాలలో సాగు చేశారు. సాధారణ సాగు 52, 184 కాగా సాగు 50,017 ఎకరాల్లో సాగు చేశారు. పత్తి పంటపై మక్కువ ఉండటంతో దీని ఆసరాగా చేసుకున్న అక్రమదారులు బీటీ త్రీని విత్తనాన్ని రంగ ప్రవేశం చేస్తున్నారు. గతంలో మహారాష్ట్రలోని ఔరంగాబాద్, జాల్నా ప్రాంతాలతో పాటు గుజరాత్లోని వివిధ పట్టణాల నుంచి ఈ విత్తనాలను సిద్దిపేట జిల్లాలో కాకుండా మెదక్, పాత వరంగల్ జిల్లా, జనగామ, మేడ్చల్ జిల్లాలో బీటీ త్రీ విక్రయాలు అమాయక రైతులకు అంటగట్టారు. అదేవిధంగా విత్తన క్రయవిక్రయాల్లో గజ్వేల్ ప్రాంతం హబ్ మారింది. ఎప్పటిలాగే ఈసారి కూడా సీజన్‌కు ముందే అక్రమార్కులు రంగంలో దిగినట్లు తెలుస్తుంది. ఇటు వ్యవసాయ అధికారులు అటు పోలీసులు బిటిత్రీ ఆగడాలను అరికడతారా? లేదా అనేది ప్రశ్నార్థముగా మారింది.

రమణీయం... వరదరాజ రథోత్సవం

హాజరైన ఎమ్మెల్సీ వంటేరు యాదవరెడ్డి

నవతెలంగాణ-మర్కుక్



మండలంలోని వరదరాజ్ పూర్ గ్రామంలోని అత్యంత ప్రసిద్ధిగాంచిన వరదరాజ స్వామి దేవాలయంలో ప్రతి సంవత్సరం వైశాఖ మాసం మొదలుకొని శుద్ధ సప్తమి వైశాఖ చవితి వరకు నిర్వహించే శ్రీశ్రీశ్రీ భూనీళా సమేత వరదరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం వరదరాజ స్వామి సతీసమేతంగా సర్వలంకార శోభితులై విశేష పూజలు వ్రతం హెూమాలు అందుకున్న అనంతరం బాలాలయ గర్భగుడి నుంచి వేద పండితుల మంత్రోచ్చరణలు, భాజా భజంత్రీల చప్పుళ్ల మధ్య భూనీళా సమేత వరదరాజుల దంపతులు రథంపై కొలువుదీరారు. అత్యంత జనసందోహం మధ్య కన్నుల పండువగా వీరా హనుమాన్ దేవాలయం వరకు రథాన్ని ఊరేగించారు. రథోత్సవ దర్శనానికి వచ్చిన భక్తులకు హైదరాబాద్ వాస్తవ్యులు ఆనంద్, పద్మజ సాయికిరణ్‌ల ఆధ్వర్యంలో మహా ప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ రథోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎంపీపీ పాండు గౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రామచంద్రం, వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డిలు హాజరై గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్, మండల కో ఆప్షన్ సభ్యురాలు సాహేరా నరేష్‌తో కలిసి రథంపై స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అప్పాల ప్రవీణ్ కుమార్, గ్రామ మాజీ సర్పంచ్ మండల కో ఆప్షన్ సభ్యులు లక్కాకుల సాహేర నరేష్, ఆలయ చైర్మన్ గోపాలకృష్ణ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కృష్ణ యాదవ్, ఎంపీటీసీ తుమ్మల లక్ష్మీ నర్సమ్మ, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య, గ్రామ వార్డు సభ్యులు నగేష్, అశోక్, నర్సింలు, గ్రామ నాయకులు బ్రహ్మానంద రెడ్డి, హన్మంత రెడ్డి, రాంరెడ్డి, కైలాసం, నర్సింలు, బాబి, శ్రీశైలం, కృష్ణ, ఆలయ పూజారులు వర్దాచారి, గోపాల చారి, పురుషోత్తమ చారి, రథోత్సవ వేడుకల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా మర్కుక్ ఎస్ఐ హరీష్ ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే కేసీఆర్ లక్ష్యం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

నవతెలంగాణ-రాయపోల్



సబ్బండ వర్గాల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాయపోల్ మండలంలోని చిన్నమాసాన్ పల్లి, రాంసాగర్ గ్రామాలలో పెద్దమ్మ తల్లి విగ్రహ ఆవిష్కరణ ఉత్సవాలలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండా కాలంలో కూడా ఎక్కడ చూసిన పుష్కలమైన నీళ్లు కనిపిస్తున్నాయని అది కేసీఆర్ చేసిన అభివృద్ధి అని అన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యంగా ఉండాలని ఈ ప్రాంతమంతా మంచి వర్షాలు పడి సస్యశ్యామలం కావాలని పెద్దమ్మతల్లిని కోరారు. మన ప్రాంతమంతా సస్యశ్యామలం చేయడానికి కూడవెల్లి వాగు ద్వారా నీళ్లు అందించడం జరుగుతుందన్నారు. సీఎం కేసీఆర్ ముదిరాజుల అభివృద్ధి కోసం ఉచితంగా చేప పిల్లల ను పంపిణీ చేస్తూ వారి సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం దౌల్తాబాద్, రాయపోల్ ఉమ్మడి మండలాల ఎస్టీలు ఎంపీని కలిసి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ లింగయ పల్లి యాదగిరి, సర్పంచులు బుచ్చమ్మ, సంధ్యారాణి గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, రైతుబంధు మండల అధ్యక్షులు మున్న, మాజీ చైర్మన్ శ్రీనివాస్ గుప్త, నాయకులు కల్లూరి శ్రీనివాస్, ఇప్ప దయాకర్, లక్ష్మారెడ్డి, మంతుర్ యాదగిరి, తాడం కృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు యాదయ్య, అరిగే, స్వామి, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, వెంకట్ గౌడ్, రంగా రెడ్డి, జీవన్ రెడ్డి, బిక్షపతి, శంకర్, నరసింహులు, రమేష్, నగేష్, సత్యపాల్ పాల్గొన్నారు.

నేడు త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేత

నవ తెలంగాణ-కొమురవెల్లి : త్రీఫేస్ విద్యుత్ సరఫరాను సోమవారం నిలిపివేయబడుతుందని విద్యుత్ ఏఈ కనకయ్య ఆదివారం తెలిపారు 33 కెవి ముస్త్యాల, నాగపురి సబ్ స్టేషన్ ఫీడర్‌లలో లైన్ మరమ్మత్తులు చేస్తున్నందుకు మండలంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు త్రీఫేస్ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని తెలిపారు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న గ్రామాల రైతులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

నేడు దూల్మిట్ట మండలంలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఏఈ శ్రీనివాసరావు ఆదివారం విలేకరులకు తెలిపారు ముస్త్యాల సబ్ స్టేషన్‌లో విద్యుత్ మరమ్మతులు ఉన్నందున విద్యుత్ అంతరాయం ఉన్నట్లు ఆయన తెలిపారు. రైతులు ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

మిల్లర్ల దోపిడీ అరికట్టాలి

వైయస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్చార్జి ఐలేని మల్లికార్జున్ రెడ్డి..!



నవతెలంగాణ-అక్కన్నపేట

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి చేసి ఇప్పటికీ 15 రోజులు గడిచినా కొనుగోళ్లు మాత్రం మొదలవడం లేదని వైయస్సార్ టీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఐలేని మల్లికార్జున్ రెడ్డి అన్నారు. ఆదివారం గోవర్ధనగిరి ఐకెపి సెంటర్‌ను ఆయన సందర్శించి రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లలో పోసి నెల రోజులు అవుతున్న ఇప్పటికీ కొనుగోళ్లు మొదలు పెట్టకపోవడం ప్రభుత్వ అసమర్థత అని తెలిపారు. అక్కడక్కడ కొనుగోళ్లు మొదలుపెట్టినా తరుగు పేరిట మిల్లర్లు దోపిడీ చేస్తున్నారని, అయినా ప్రభుత్వ అధికారులు పట్టించుకోవడంలేదన్నారు. ఇప్పటికే ఎంతోమంది రైతులు అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయారని అలాంటి రైతులను గుర్తించి నష్ట పరిహారం అందించాలని కోరారు. లేనిపక్షంలో వైయస్సార్ టీపీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గూడ భాస్కర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

యోగాతో మానసిక శారీరక ఆరోగ్యం

శిక్షణా శిబిరం ప్రారంభం

యోగా శిక్షణలో మెలకువలు నేర్పిస్తున్న గురూజీ

నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్



మానసికంగా శారీరకంగా ఆరోగ్యంగా ఉండాలి అంటే నేటి జీవన విధానంలో యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని యోగా శిక్షకులు మధుసూదనాచార్యులు అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ సమీపంలోని గోకుల ఆశ్రమంలో ఆదివారం యోగ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి అంధ్రప్రదేశ్‌లోని 98 ప్రభుత్వ పాఠశాలలో ఉచిత యోగ కార్యక్రమాలను ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతిరోజు యోగా ధ్యానం చేయడం వలన మానసిక స్థితి మెరుగుపడి చేసే పనులపై మంచి అవగాహన కలుగుతుందని అన్నారు. యోగ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకునే వారు ఆశ్రమానికి ప్రతిరోజు ఉదయం 7.30 గంటలకు వరకు రావాలని తెలిపారు. ఐదు రోజులపాటు శిక్షణ తరగతులు కొనసాగుతాయని అన్నారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు రాజన్, పల్లె శ్రీనివాస్ గౌడ్, డాక్టర్ కృష్ణమూర్తి, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ అరవిందు తదితరులు పాల్గొన్నారు.